


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



కృష్ణా జిల్లా వార్తలు

బుధవారం 16 అక్టోబరు 2024

దివి మిస్సైల్

నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి పరీక్ష కేంద్రం పనులు పునఃప్రారంభం

దేశంలోనే రెండో మిస్సైల్ టెస్టింగ్ రేంజి ఇక్కడ ఏర్పాటు

- డీఆర్‌డీవోకు 381.61 ఎకరాలను కేటాయించిన నాటి సీఎం చంద్రబాబు
- సుమారు రూ.26 వేల కోట్ల ప్రాజెక్టుకు వైసీపీ పాలనలో ఆటంకాలు
- కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పట్టాలెక్కిన అరుదైన ప్రాజెక్టు
- 10న ప్రధాని మోదీ నేతృత్వంలో సెక్యూరిటీ కమిటీ కౌన్సిల్ ఆమోదం

దేశ రక్షణ రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు రెండో మిస్సైల్ టెస్టింగ్ రేంజి(ఎంటీఆర్- క్షిపణి పరీక్ష కేంద్రం) నిర్మాణం కృష్ణాజిల్లా నాగాయలంక మండలంలోని గుల్లలమోదలో చేపట్టడంతో దివిసీమకు మహర్దశ పట్టనుంది. దేశ రక్షణ దృష్ట్యా వ్యూహాత్మక అవసరమైన ఈ ప్రాజెక్టుకు 15 ఏళ్ల కిందటే బీజం పడింది. ఇక్కడి వాతావరణ, భౌగోళిక పరిస్థితులు క్షిపణి పరీక్ష కేంద్రం నిర్మాణానికి అత్యంత అనుకూలం కావడంతో 2011లోనే కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్రం ఏర్పాటుకు 386 ఎకరాలు కావాలని డీఆర్‌డీవో కోరగా, 2017లో ఏటిమొగ రెవెన్యూ గ్రామ పరిధిలోని అభయారణ్యంలో 381.61 ఎకరాలను నాటి టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అనుమతులతో పనులు ముమ్మరమవుతున్న తరుణంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఇటువంటి

8

పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, చంద్రబాబు సీఎం కావడంతో క్షిపణి పరీక్ష కేంద్రం ఆశలు చిగురించాయి. రాష్ట్ర అభివృద్ధిపై దూరదృష్టి కలిగిన సీఎం చంద్రబాబు కేంద్రం పెద్దలతో మాట్లాడి కీలకమైన ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించారు. ఈ నెల 10న ప్రధాని మోదీ నేతృత్వంలోని సెక్యూరిటీ కమిటీ కౌన్సిల్ ఈ కేంద్రం ఏర్పాటు ఆమోదం తెలిపింది.



గుల్లలమోదలో నిర్మించిన పరిపాలనా భవనం

15 ఏళ్ల ప్రణాళిక..



దేశంలో రెండో మిస్సైల్ టెస్టింగ్ రేంజి (ఎంటీఆర్) ఏర్పాటు ప్రతిపాదన ఇప్పటిది కాదు. గత 15 ఏళ్లగా దీనిపై ప్రతిపాదనలు.. ప్రణాళికలు నడుస్తున్నాయి. గుల్లలమోదలో వాతావరణ, భౌగోళిక పరిస్థితులను పర్యావరణ మార్పులను అధ్యయనం చేస్తూ వచ్చాం. రేంజి సేఫ్టీ వంటి అంశాలను పరిశీలించాం. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని గుల్లలమోదని అత్యుత్తమ ప్రాంతంగా గుర్తించాం. ఇక్కడ రెండు మూడేళ్లలో క్షిపణి పరీక్ష కేంద్రం సిద్ధమవుతుంది.

- జి.సతీశ్‌రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి సలహాదారు, డీఆర్‌డీవో మాజీ చైర్మన్

ఇసుక రీచ్‌ల్లో తమ్ముళ్ల పాగా!



లోడింగ్, అన్‌లోడింగ్ టెండర్లకు పోటాపోటీ

- పామర్రులో రోడ్డెక్కిన ఇసుక పంచాయతీ
- ఇద్దరు అధికార పార్టీ నేతల నడుమ వివాదం
- ఓ నాయకుడికి వత్తాసు పలికిన ప్రజాప్రతినిధి

రెండు జిల్లాల్లో రీచ్‌లను పంచేసుకున్న తమ్ముళ్లు

ఇసుక దొరక్క సామాన్యులు అల్లాడుతుంటే.. తమ్ముళ్లు మాత్రం ఇసుక రీచ్‌ల్లో లోడింగ్.. అన్‌లోడింగ్ కాంట్రాక్టుల కోసం రోడ్డెక్కుతున్నారు. ఎంత కావాలంటే అంత తవ్వుకుని సొమ్ము చేసుకునేందుకు ఈ టెండర్లు మంచి అవకాశం కావడంతో దక్కించుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా ముందుకు వస్తే బెదిరింపులకు దిగుతున్నారు. సాధ్యమైనంత వరకు అధికార పార్టీ నాయకులే ఇసుక రీచ్‌ల్లో లోడింగ్ అన్‌లోడింగ్ టెండర్లను దక్కించుకున్నారు.

(విజయవాడ - ఆంధ్రజ్యోతి)

కృష్ణాజిల్లాలో పామర్రు, పెనమలూరు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, లంకపల్లి, శ్రీకాకుళం ఇసుక రీచ్‌లు ఇక్కడ ప్రధానమైనవి. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాల్లో పెద్ద ఇసుక రీచ్‌లు ఉన్నాయి. మోగలూరు, శనగపాడు, కీసర రీచ్‌లు ఇక్కడ ముఖ్యమైనవి. ఈ రీచ్‌ల్లో లోడింగ్.. అన్‌లోడింగ్ కాంట్రాక్టులకు సంబంధించి ఇటీవల టెండర్లు పిలిచారు. నదిలో కూలీలతో ఇసుక తవ్వించి, దాన్ని ట్రాక్టర్‌లో లోడ్ చేసి, నది నుంచి ఒకటి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టాక్ పాయింట్‌లో అన్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. స్టాక్ పాయింట్ నుంచి లారీలోకి ఇసుక లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటికి సంబంధించిన టెండర్లలో పాల్గొనేందుకు తెలుగు తమ్ముళ్లు పోటీలు పడ్డారు. టీడీపీ ప్రభుత్వం ఇసుక ఉచితం చేయడంతో అధికార పార్టీ నాయకులకు ప్రధాన ఆదాయ వనరు లేకుండా పోయింది. దీంతో రీచ్‌ల్లో పాగా వేసేందుకు ఈ టెండర్లు మంచి అవకాశంగా వారు భావిస్తున్నారు. ఈ కాంట్రాక్టును దక్కించుకుంటే ఎంత కావాలంటే అంత ఇసుకను తవ్వుకోవచ్చన్న ఆశతో ఈ టెండర్లలో పాల్గొనేందుకు వేరే వారికి అవకాశం లేకుండా తమ్ముళ్లు బెదిరింపులకు దిగి అధికశాతం రీచ్‌లను తమ కైవశం చేసుకున్నారు.

పామర్రులో రోడ్డెక్కిన నేతలు

పామర్రులో పమిడిముక్కలకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు ఇసుక టెండర్లను దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. వారిలో బెనర్జీ అనే నాయకుడు ఇసుక టెండరు వేయగా స్థానిక ప్రజాప్రతినిధికి సన్నిహితంగా ఉండే సురేశ్ అనే మరో నాయకుడు తాను కూడా టెండరు వేస్తానని, బెనర్జీ టెండర్ల నుంచి వైదొలగాలని కోరారు. తన మాటను బెనర్జీ ఖాతరు చేయకపోవడంతో పంచాయతీ స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు చేరింది. ఆయన ఫోనులోనే బెనర్జీని ఇసుక టెండరు నుంచి వైదొలగాలని కోరారు. దానికి ఆయన ససేమిరా అని ఫోను కట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

వారు చెప్పిన వారే..

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో ఇసుక టెండర్లు అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో నడుస్తున్నాయి. కేవలం తాము చెప్పిన వారే టెండర్లు వేయాలని.. వేరే వారు టెండర్లు వేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అధికార పార్టీ నేతలు హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. 2019-20లో ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా నదుల్లో ఇసుక తవ్వకాలు చేసినప్పుడు టన్నుకు రూ.90 నుంచి 100 చెల్లించారు. ఇప్పుడు దాదాపు అదే ధరలతో టెండర్లు పిలిచారు. కొందరు ప్రైవేటు ఇసుక కాంట్రాక్టర్లు అంతకన్నా తక్కువ ధరకు సైతం తాము లోడింగ్. అన్‌లోడింగ్ చేస్తామంటూ ముందుకొస్తున్నా.. తమ్ముళ్ల బెదిరింపులతో వెనక్కి తగ్గారు. వాస్తవానికి అంతకన్నా తక్కువ ధర వేసినా గిట్టుబాటు కాదని గనుల శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కూలీలతో ఇసుక తవ్వి లోడ్ చేసేందుకు టన్నుకు రూ.120 నుంచి 150 వరకు చెల్లిస్తే కానీ గిట్టుబాటు కాదని ఇసుక వ్యాపారులు, గనుల శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ ఇసుక రీచ్‌ల్లో పాగా వేసేందుకు తక్కువ ధర కోట్ చేసేందుకూ ఇసుక కాంట్రాక్టర్లు వెనుకాడలేదు. కానీ అధికార పార్టీ నాయకుల ముందు వారి ఆటలు సాగలేదు.

ఇన్‌చార్జి మంత్రుల నియామకం

- ఎన్టీఆర్‌కు సత్యకుమార్ యాదవ్
- కృష్ణాకు వాసంశెట్టి సుభాష్
- కొల్లు రవీంద్రకు అనకాపల్లి జిల్లా బాధ్యతలు



సత్యకుమార్



సుభాష్



రవీంద్ర

మచిలీపట్నం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లాకు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కృష్ణాజిల్లాకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియమితులయ్యారు. కృష్ణాజిల్లాకు చెందిన భూగర్భ గనులు, అబ్కారీశాఖా మంత్రి కొల్లు రవీంద్రను అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించారు. వీరు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించనున్నారు.

కృష్ణమ్మ చెంత డ్రోన్ షో

22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్-2024



డ్రోన్ షో ఏర్పాట్లను సమీక్షిస్తున్న రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, ఎన్టీఆర్ కలెక్టర్ సృజన

కృష్ణలంక, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్ షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సృజన మంగళవారం పరిశీలించారు. పున్నమిఘాట్ బబ్బూరి గ్రౌండ్‌ను సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ, ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాటుపై అధికారులకు సూచనలిచ్చారు. జాయింట్ కలెక్టర్ నిధి మీనా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డీసీపీ గౌతమి శాలి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు పండగే!



దగ్గరలోని మిల్లులకు ధాన్యం విక్రయించుకునే అవకాశం

- రైతు సేవా కేంద్రాల ద్వారానే మిల్లులకు తరలింపు
- కూటమి ప్రభుత్వం విధానాలతో రైతులకు మేలు
- నవంబరు నెలాఖరు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం
- ధాన్యం మిల్లుల బకాయిలు రూ.200 కోట్లకుపైనే..
- మిల్లులకు బకాయిలు ఇవ్వకుండా బ్యాంకు గ్యారంటీగా చూపేందుకు సంకేతాలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో ధాన్యం కొనుగోలులో కూటమి ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేయనుంది. రైతులు పండించిన ధాన్యం దగ్గరలోని తమకు అనుకూలంగా ఉండే రైస్‌మిల్లులకు విక్రయించుకునే వెసులుబాటును కల్పించింది. గతేడాది నవంబరు మొదటి వారం నుంచే జిల్లాలోని కంకిపాడు, గన్నవరం తదితర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవ్వగా, ఈ ఏడాది పది రోజులు ఆలస్యంగా ధాన్యం కొనుగోళ్లు ఆరంభమవు తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యం రైతు సేవా కేంద్రాలకు తీసుకువెళితే రైతులు సూచించిన దగ్గరలోని మిల్లులకు విక్రయించేలా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీంతో రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు మద్దతు ధర అధికంగా ఇచ్చే మిల్లుకు ధాన్యం విక్రయించుకునే అవకాశం లభిస్తుంది.

10.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి అంచనా!

జిల్లాలో ఈ ఏడాది 1.61 లక్షల హెక్టార్లలో వరి పంట సాగు చేశారు. భారీ వర్షాలు, బుడమేరు వరద, వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించకపోవడం తదితర కారణాలతో జిల్లాలో 10.50లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారుల అంచనా వేశారు. వాతావరణం అనుకూలిస్తే ముందస్తుగా వరినాట్లు పూర్తి చేసిన ప్రాంతాల్లో నవంబరు 20వ తేదీ నుంచి వరికోతలు ప్రారంభమవుతాయి. నవంబరు నెలాఖరు నుంచి ధాన్యం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. గతంలో మాదిరిగానే జిల్లాలో 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లను

మిగతా 6లో..

కడలి కబళిస్తోంది!

ప్రమాదకర స్థాయిలో సముద్ర మట్టాలు



- ముందుకు చొచ్చుకొస్తున్న సముద్రం
- జిల్లాలో మోగుతున్న ప్రమాద ఘంటికలు
- తీరం పొడవునా సుమారు 100 మీటర్ల మేర కలిసిపోయిన గ్రామాలు

6లో

భవానీల సందడి



ఇంద్రకీలాద్రికి కాలినడకన భవానీలు భారీగా తరలివస్తున్నారు. మంగళవారం పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారితో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వివిధ క్యూ లైన్లలో భవానీలు అమ్మవారిని దర్శించుకున్నారు.

రైస్ మిల్లులో మంత్రి తనిఖీలు

- పీడీఎస్ బియ్యం స్వాధీనం
- మిల్లు సీజ్‌కు ఆదేశం

8లో

యజమానే నిందితుడు

- ఫైనాన్స్ కట్టలేక లారీ యజమాని నాటకం

6లో

జేజేఎం పెండింగ్ బిల్లుల చెల్లింపునకు రంగం సిద్ధం

కడలి కబళిస్తోంది!

ముంచేస్తున్న సముద్ర జలాలు!

విచ్చలవిడి పర్యావరణ విధ్వంసం.. గాడి తప్పుతోన్న వాతావరణ సమతుల్యత.. పెను విధ్వంసాలు సృష్టిస్తోన్న ప్రకృతి ప్రకోపం.. వెరసి కృష్ణాజిల్లా తీరప్రాంత గ్రామాలకు శాపంగా తయారైంది. ఓ వైపు గణనీయంగా పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు, మరోవైపు జనావాసాలను వరదలు ముంచెత్తుతుంటే.. అడ్డగోలు పర్యావరణ విధ్వంసం కారణంగా ఇప్పటికే జిల్లాలోని తీర మండలాలైన నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం రూరల్, బంటుమిల్లి, కృత్తివెన్ను ప్రాంతాలు సముద్రుడి ఆగ్రహానికి గురై తీరంలో ప్రజల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గడిచిన రెండున్నర దశాబ్దాల కాలంలో జిల్లాలో భూ భౌతిక పరిస్థితుల మార్పులే దీనికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి కోత నివారణకు సరైన ప్రణాళికలు, అధ్యయనాలు గానీ జరగకపోవటం తీరప్రాంత గ్రామాల మనుగడపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.



- ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్న సముద్ర మట్టాలు
- ముందుకు చొచ్చుకొస్తుండటంతో కృష్ణా తీరప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు
- తీరం వెంబడి 100 మీటర్లు సముద్రంలో కలిసిపోయిన గ్రామాలు
- కోత నివారణకు ఇప్పటికైనా అధ్యయనం జరిగేనా..

కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంలో కోతకు గురైన దీవి

(అవనిగడ్డ, ఆంధ్రజ్యోతి) జిల్లాలోని నాగాయలంక, కోడూరు మంచిలీపట్నం రూరల్, బంటుమిల్లి, కృత్తివెన్ను ప్రాంతాల్లో సముద్ర జలాలు ముందుకు చొచ్చుకొస్తూ తీరప్రాంత ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కోడూరు మండలం రామకృష్ణాపురం, పాలకాయితిప్ప ప్రాంతాల్లో సముద్రపు పోటు కిలోమీటరు వరకు చొచ్చుకు రావడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 2004లో యుఎన్‌వో ఆధ్వర్యంలో పర్యావరణ మార్పులపై ఓ అధ్యయనం నిర్వహించి కృష్ణాజిల్లా దీవి ప్రాంతంలోని కొన్ని తీర ప్రాంత గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరికలు జారీచేసినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. తీరం వెంబడి పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున భూమి కోతకు గురవుతూ సముద్రంలో కలిసిపోతున్నది.

తీర గ్రామాల్లో ప్రమాద ఘంటికలు..

పెరిగిపోతున్న కర్బన ఉద్గారాలు, నానాటికీ పెరిగిపోతున్న భూతాపం విచ్చలవిడిగా చెట్ల నరికివేత వెరసి పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. జిల్లాలోని తీర ప్రాంతంలో అనూహ్యంగా సముద్రపు కోత ఈ ప్రాంత మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. సముద్ర మట్టం గడిచిన 20 ఏళ్లలో దాదాపు అడుగున్నర మేర పెరగటంతో తీర గ్రామాలు పెద్ద ఎత్తున కోతకు గురవుతున్నాయి. దీవి గ్రామాల సమూహమైన నాగాయలంక మండలం ఎదురుమొండి, ఈలచెట్లదిబ్బ, నాచుగుంట గ్రామాల్లో సముద్రపు కోత అత్యంత ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. 2004లో నాచుగుంట-ఈల చెట్లదిబ్బ గ్రామాల మధ్య నదీ వెడల్పు దాదాపు 600 నుంచి 700 మీటర్ల మేర ఉండగా, ప్రస్తుతం దాదాపు 1000 మీటర్ల వరకు వచ్చిందంటే కోత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.



ఏటిమొగ వద్ద సుమారు 30 మీటర్ల మేర నదిలో కలిసిపోయిన భూమి

- ఉప్పలవారి లంక ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం వరకు జనావాసాలు ఉండగా, నేడు ఇళ్లన్ని సముద్రంలో కలిసిపోయాయి. ఈ ప్రాంతంలో దాదాపు 30 ఎకరాల మేర భూమి నదీ పాతానికి గురైనట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఎదురుమొండి నుంచి జింకపాలెం వెళ్లే రహదారిని నదికి దాదాపుగా 150 మీటర్ల లోపలికి నిర్మించగా, ఆటుపోట్లకు భూమి కోతకు గురవుతూ రహదారి మొత్తం సముద్రంలో కలసిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కృష్ణా వరదల సమయంలో ఎదురుమొండి దీవులు వరద తీవ్రతకు గురయ్యాయి. కోత నివారణకు రూ.14 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినప్పటికీ దీవిలోని అన్ని వైపుల నుంచి ఈ కోత పెద్ద ఎత్తున పెరిగిపోతుండటంతో భవిష్యత్‌లో ఎలా ఉంటుందోనని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెం వద్ద కొత్త కాలువ కారణంగా చిన్నగొల్లపాలెం వద్ద సముద్రపు ఆటుపోట్లకు దాదాపు 30 మీటర్ల మేర కొబ్బరి, ఇతర పంట భూములు సముద్రంలో కలిసిపోయాయి.

పంట పొలాలకు పెనుముప్పు..

పర్యావరణ మార్పులు దీవి ప్రాంతంలో పంట పొలాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కోడూరు మండలం పాలకాయితిప్ప, రామకృష్ణాపురం, ఇరాలి, నాగాయలంక మండలం సంగమేశ్వరం ప్రాంతాల వరకు సముద్రం చొచ్చుకు రాగా పంట పొలాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. సముద్రం ముందుకు చొచ్చుకు రావటంతో మురుగునీరు సముద్రంలోకి కలిసే పరిస్థితి లేక ఉప్పు నీరు పంట పొలాల్లోకి చొచ్చుకువచ్చే పరిస్థితి ఏర్పడింది. గడిచిన ఐదేళ్లలో రామకృష్ణాపురం, ఇరాలి, పాలకాయితిప్ప ప్రాంతాల్లో దాదాపు 4500 ఎకరాల భూమిలో ఒక్క పంట కూడా తీయని పరిస్థితి.

- గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ఉన్నతాధికారుల అధ్యయనంలో సముద్రమట్టాలు గణనీయంగా పెరిగాయని, అక్కడ పంటలు పండించాలంటే కష్టతరమైన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆక్వాకు రైతులను ప్రోత్సహిస్తే బాగుంటుందని సలహాఇచ్చారు.

తాజాగా వచ్చిన కూటమి ప్రభుత్వం అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలు రూపొందించామని, త్వరలోనే ఉప్పు నీరు భూ భాగంపైకి చొచ్చుకు రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు.



ఇదంతా కొన్నేళ్ల క్రితం వరకు భూ భాగమే

పర్యావరణ విధ్వంసమే కారణమా..

కృష్ణాజిల్లాలో సముద్రం ముందుకు చొచ్చుకు రావటం, కొన్ని ప్రాంతాల్లో భూ భాగాలు సముద్రపు ఆటు, పోట్లు కారణంగా కోతకు గురై నదీగర్భం, సముద్ర గర్భంలో కలసిపోవటానికి ప్రధాన కారణం విచ్చలవిడిగా సాగుతున్న పర్యావరణ విధ్వంసమే కారణమని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. సముద్రపు లంకల్లో లభ్యమయ్యే ఇసుక, బుసక అక్రమ రవాణా, బ్లాక్ శాండ్ వంటి హైవాల్యూ మినరల్స్ కోసం జరుగుతున్న అక్రమ తవ్వకాల కారణంగానే తీర ప్రాంత గ్రామాల్లో ఈ పరిస్థితి ఏర్పడిందని, మూడు దశాబ్దాల క్రితం వరకు మడ అడవుల నరికివేత సాగగా, దానిని అరికట్టి మడ అడవుల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున మడ అడవుల పెంపకాన్ని ప్రోత్సహించినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయి సముద్రపు ఆటుపోట్ల వేగం పెరిగిపోయిందని, దీని కారణంగానే దీవి గ్రామాలు కోతకు గురవుతున్నాయని పర్యావరణ వేత్తలు అంటున్నారు.



రామకృష్ణపురం వద్ద కరకట్ట వరకు చొచ్చుకు వచ్చిన సముద్రం

ఆందోళన కలిగిస్తున్న ఎన్‌సీఎస్‌సీఎం నివేదిక

వాతావరణ మార్పుల కారణంగా తీరం వెంబడి జరుగుతున్న మార్పులపై అధ్యయనం చేసేందుకు 2022లో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం దేశవ్యాప్తంగా తీర ప్రాంతాల్లో జరుగుతున్న పర్యావరణ మార్పులపై అధ్యయనం నిర్వహించింది. చెన్నైకి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి జూలై మాసాంతంలో ఇచ్చిన నివేదిక ప్రకారం పర్యావరణ మార్పులు కారణంగా రాబోయే భవిష్యత్‌లో తీర ప్రాంతానికి పెద్ద ఎత్తున ముంపు ప్రభావం పొంచి ఉందని హెచ్చరించింది. ఈ తీవ్రత కారణంగా తీర ప్రాంతంలో సముద్రమట్టం 0.6మీటర్ల మేర పెరుగుతుందని ఇందులో 43 శాతం భూమి అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందని హెచ్చరించింది. వెరి హైరిస్క్ జోన్‌గా గుర్తించిన ప్రాంతాలు కృష్ణా జిల్లాలోని బ్యాక్ వాటర్ పాయలు, సముద్రపు మొగల్లోనే ఉన్నాయని ఈ సంస్థ హెచ్చరించింది. నదీజలాలు, సముద్ర జలాలు కలిసే ప్రాంతాల్లో ఉప్పునీరు మరింతగా ముందుకు చొచ్చుకు వస్తుందని, ఇది కోత తీవ్రత అధికం కావటానికి కారణమవుతుందని, కృష్ణానది సముద్రంలో కలిసే చోట ఈ ముప్పు తీవ్రత ఇంకా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది.

నివారణకు చర్యలు..

కోత తీవ్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఎక్కువ వేరు వ్యవస్థ కలిగి భూమిని కోతకు గురికాకుండా నివారించేలా ఉండే ఫలసాయం ఇచ్చే పామాయిల్, కొబ్బరి వంటి దీర్ఘకాలిక పంటల సాగును ప్రోత్సహించాలి.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్, కొబ్బరి సాగుపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ఆ ప్రచారం మొత్తం ఎస్టేట్ ఏరియాలైన ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాలకు మెట్ట భూములు ఎక్కువగా ఉన్న అవనిగడ్డ మండలాలకే పరిమితమవుతుందని, ప్రమాద తీవ్రత అధికంగా ఉన్న నాగాయలంక, కోడూరు మండలాల్లో ప్రచారం జరగటం లేదని ఈ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైరిస్క్ జోన్‌లో నిషేధాజ్ఞలు ఉల్లంఘించి ఎవరైనా అక్రమ తవ్వకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

కోత ఆందోళనకు గురి చేస్తోంది..

- కొక్కిలిగడ్డ శ్రీరామచంద్రరావు, నడకుదుటి వెంకటేశ్వరరావు, నాచుగుంట

కృష్ణానది గర్భంలోని ఎదురుమొండి దీవుల్లో తాతల కాలం నుంచి నివశిస్తున్నాం. కొద్ది సంవత్సరాలుగా సముద్ర మట్టం అడుగుకు పైగా పెరిగినట్టు కనిపిస్తున్నది. ఆటుపోట్ల వేగం కూడా గతంలో కంటే అధికంగా ఉంది. ప్రభుత్వం స్పందించి దీవులు కోతకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

రాళ్ల మొండులు నిర్మించాలి

కన్నా నాగరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు, నాగాయలంక

ఎదురుమొండి దీవులు పూర్తిగా కోతకు గురవుతున్నాయి. దీని నివారణ కోసం పులిగడ్డ నుంచి నాగాయలంక మండలం పెద్ద పాలెం వరకు గ్రామాలు కోతకు గురికాకుండా ఉండేలా ఏర్పాటు చేసినట్లుగా ప్రభుత్వం ఎదురుమొండి దీవుల పొడవునా రాళ్లమొండులు ఏర్పాటు చేయాలి. వీటిని ఏర్పాటు చేయటం ద్వారా అత్యంత వేగంగా బ్యాక్ వాటర్స్ దీవులను తాకి భూమి కోతకు గురికాకుండా నివారించే వీలు ఏర్పడుతుంది. ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపడితేనే గానీ దీవుల కోత అరికట్టలేం.

కల్తీ దందా ముగిసిందనే..!

- జగన్‌పై మంత్రి రవీంద్ర ధ్వజం



మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మాజీ సీఎం జగన్‌రెడ్డి కల్తీ దందాకు చెక్ పెట్టినందుకు ఏం చేయాలో తెలియక విమర్శిస్తున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మంగళవారం నాడిక్కడ విలేకరులతో రవీంద్ర మాట్లాడుతూ, మద్యం షాపుల కేటాయింపు అత్యంత పారదర్శకతతో జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రాన్ని కల్తీ బ్రాండ్లతో పీల్చి పిప్పిచేసిందన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ ఆరు రాష్ట్రాల్లో పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా నూతన మద్యం పాలసీ రూపొందించామన్నారు. ఎప్పుడూ లేని విధంగా 90వేల దరఖాస్తులు వచ్చాయని, దాదాపు రూ.1798 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. మహిళలు సైతం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే మద్య నిషేదం చేస్తానని జగన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పారని, కల్తీమద్యం విక్రయాలతో కోట్లాది రూపాయలు అక్రమంగా దండుకున్నారన్నారు. సిండికేట్ అయితే ఇన్ని దరఖాస్తులు వచ్చేవి కాదన్నారు. గుడి, బడి, ఆసుపత్రులకు వందమీటర్ల దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్లు గీత కార్మికులకు లాటరీ పద్ధతిపై మద్యం షాపులు కేటాయిస్తామన్నారు. జగన్ హయాంలో కోట్లాది రూపాయల ఇసుకను దోచుకున్నారన్నారు. గత ప్రభుత్వం ఇసుక సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇసుక రీచ్‌ల్లో అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. 108 రీచ్‌ల ద్వారా ఇసుక సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ విధానం ద్వారా ఇసుక కావలసిన వారు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించామన్నారు. 45 రీచ్‌ల ద్వారా ఇసుక సరఫరా చేస్తామన్నారు. నెలాఖరుకు అన్ని రీచ్‌ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు, కుంచేనాని, పంచపర్వాల కాశీవిశ్వనాథం, జనసేన నాయకులు కొట్టె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పనితీరు బాగాలేదు

- పూర్తి సమాచారం లేకుండా సమావేశానికి వస్తే ఎలా .. : కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అధికారుల పనితీరు ఏ మాత్రం బాగుండలేదు.. మీ శాఖలకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారం లేకుండా సమావేశానికి హాజరైతే ఎలా.. జిల్లాకు నూతనంగా వచ్చిన అధికారులు సమావేశాలను తేలిగ్గా తీసుకుంటున్నారు.. కొన్నిపరిపాలనా పరమైన అంశాలకు సంబంధించి వాట్సాప్ గ్రూప్‌ల్లో సమాచారం పంపుతుంటే కొందరు అసలు చూడటం లేదు, కొందరు చూసినా పట్టించుకోవడం లేదని కలెక్టర్ బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో 100రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో రాని వివిధ శాఖల అధికారుల పనితీరు ఏమాత్రం బాగోలేదని, ఇదిమంచి పద్ధతికాదని ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సమావేశం నిర్వహించి రెండునెలలు పూర్తయిందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లాలో 100రోజుల్లో అమలు చేయాల్సిన అభివృద్ధి పనులకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రణాళిక మేరకు పనులు ఎంతమేర పూర్తిచేశారో వివరాలు అధికారుల వద్ద లేకపోవడం బాధాకరమన్నారు. రెండు, మూడుశాఖలు మినహా మిగిలిన అన్ని శాఖల అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని కలెక్టర్ అన్నారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని, ఏమరుపాటుగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను తయారుచేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన వందరోజుల ప్రణాళికపై మరోసారి సమావేశం నిర్వహిస్తానని, అప్పటికైనా అన్నిపనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డ్వామా పీడీ శివప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, సీపీవో గణేష్, విద్యుత్‌శాఖ ఎస్ఈ సత్యానందం, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీసీఐ బేరం.. ఏఎంసీలపై పెను భారం!

- యార్డులకు దూరంగా జిన్నింగ్ మిల్లులు
- రవాణా ఖర్చులు తడిసి మోపెడు
- జిల్లాలో ఏఎంసీల ఆదాయానికి గండి

(ఆంధ్రజ్యోతి, కంచికచర్ల) సీసీఐ పత్తి కొనుగోళ్ల వల్ల ఏఎంసీలపై ఆర్థిక భారం పడుతోంది. రవాణా ఖర్చులనూ ఏఎంసీలు భరించాల్సి రావటంతో మార్కెట్ సెస్ రూపేణా వస్తున్న ఆదాయం కూడా చాలటం లేదు. రాబడి సంగతి దేవుడెరుగు? సీసీఐ కేంద్రాల వల్ల యార్డుల ఆదాయానికి భారీగా గండి పడుతున్నది. ప్రతి యేటా భారత పత్తి సంస్థ (సీసీఐ) జిల్లాలో కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, గంపలగూడెం, ఎ.కొండూరు మార్కెట్ యార్డుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. గతంలో రైతులు యార్డులకు తెచ్చిన పత్తిని మాత్రమే సీసీఐ కొనుగోలు చేసేది. యార్డుల నుంచి పత్తిని జిన్నింగు మిల్లులకు తరలించేది. ఇందుకు అయ్యే రవాణా ఖర్చు సీసీఐ భరించేది. పత్తి కొనుగోళ్ల వల్ల ఏఎంసీలకు రాబడి తప్ప పెద్దగా ఖర్చు ఉండేది కాదు. అయితే రైతులకు కావాల్సిన తాగునీరు, వసతి ఇతరత్రా సదుపాయాలు ఏర్పాటు చేసేవారు. పత్తి విలువలో ఒక శాతం మార్కెట్ సెస్ రూపేణా సీసీఐ, ఆయా ఏఎంసీలకు సొమ్ము చెల్లించేది. అయితే మూడు నాలుగు సంవత్సరాల నుంచి రవాణా ఖర్చులు సీసీఐ భరించటం లేదు. తప్పని పరిస్థితుల్లో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రవాణా ఖర్చును ఏఎంసీలే భరిస్తున్నాయి. దీంతో ఈ ఖర్చు ఏఎంసీలకు పెనుభారంగా తయారైంది.





కంచికచర్ల మార్కెట్ యార్డు, పత్తి బోరాలు

2023-24 సంవత్సరంలో కంచికచర్ల మార్కెట్ యార్డులో సీసీఐ 5,311.04 క్వింటాళ్ల పత్తి కొన్నది. సీసీఐ గుంటూరులో తీసుకున్న జిన్నింగ్ మిల్లుకు పత్తిని తరలించినందుకు క్వింటా రూ.155ల వంతున రూ. 8,23,205లు ఖర్చయింది. కొంత మంది రైతులు యార్డుకు తీసుకురాకుండా నేరుగా గుంటూరు మిల్లు వద్దకు తీసుకువెళ్లి అమ్ముకున్నారు. మిల్లు వద్ద సీసీఐ 4,599.67 క్వింటాళ్ల పత్తి కొన్నది. వెరశి మొత్తం రూ. 6,82,74,011ల విలువైన 9,911.07 క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. విలువలో ఒక శాతం వంతున మార్కెట్ సెస్ రూపేణా సీసీఐ నుంచి ఏఎంసీకి రూ. 6,82,740లు రావాలి. అయితే రవాణా ఖర్చు ఎనిమిది లక్షలకు పైగా ఉండటంతో సీసీఐ నుంచి ఒక్క పైసా కూడా రాలేదు. పైగా ఏఎంసీయే రూ. 1.40 లక్షలు చెల్లించాల్సి వచ్చింది. నందిగామ ఏఎంసీది కూడా ఇదే పరిస్థితి. ఇక్కడ యార్డులో 14,133 క్వింటాళ్లు కొన్న సీసీఐ, గుంటూరులో అద్దెకు తీసుకున్న నాలుగు మిల్లుల వద్ద 19,550 కింటాళ్ల పత్తి కొన్నది. మొత్తంగా నందిగామ ఏఎంసీ పరిధిలో రూ.23.26 కోట్ల విలువైన 33,683 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసింది. ఇందుకుగాను మార్కెట్ సెస్ రూపేణా రూ. 23,26,445లు సీసీఐ ఏఎంసీకి చెల్లించాల్సి ఉంది. అయితే యార్డులో కొన్న 14,133 క్వింటాళ్ల పత్తిని గుంటూరులోని నాలుగు మిల్లులకు తరలించినందుకు రూ. 20,35,134ల రవాణా ఖర్చు అయింది. ఈ రవాణా ఖర్చును మినహాయించుకుని సీసీఐ కేవలం రూ. 2,91,311లు మాత్రమే నందిగామ ఏఎంసీకి చెల్లించింది.

సీసీఐ కొనుగోళ్ల వల్ల ఏఎంసీల రాబడికి భారీగా గండిపడుతున్నది. రాబడి కంటే ఖర్చు పెరగడం వల్ల ఏఎంసీలు ఆర్థికంగా దెబ్బ తింటున్నాయి. ఏఎంసీలకు సమీపంలో జిన్నింగు మిల్లులు ఉంటే ఇంతగా భారం పడేది కాదు. 75 నుంచి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న జిన్నింగు మిల్లులకు కంచికచర్ల, నందిగామ నుంచి పత్తి తరలింపు అయ్యే ఖర్చును భరిస్తుండటం ఏఎంసీలకు పెద్ద గుదిబండగా తయారైంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని లింకు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు వీలుపడటం లేదు. రవాణా ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించినట్టయితే ఏఎంసీలకు పెద్ద ఊరట కలుగుతుందని కంచికచర్ల ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని మార్కెటింగ్ శాఖ అధికారి ఒకరు చెప్పారు.

అన్నదాతకు పండగే!

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రారంభించనుంది. వరదల కారణంగా వరిపైరు మునిగిపోవడంతో రైతులు రెండోసారి వరినాట్లు వేశారు. తక్కువరోజుల వ్యవధిలో కోతకు వచ్చే వరి వంగడాలను సాగుచేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 7.50 లక్షల టన్నుల ధాన్యం రైతుసేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉంది. బీపీటీ 5204, నెల్లూరు సన్నాలు తదితర సన్నరకాల ధాన్యం రైతులు తమకు ఇష్టం వచ్చిన ధరకు బహిరంగమార్కెట్‌లో విక్రయించుకుంటారు.

ధాన్యం మిల్లులకు రూ.200 కోట్లకుపైనే..

జిల్లాలో 175 రైస్‌మిల్లులు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ మిల్లులకు ధాన్యం మరపట్టి లెవీ బియ్యాన్ని ఎఫ్‌సీఐకు సరఫరా చేసినందుకు, ఇతరత్రా ఖర్చులకు గాను రూ. 200 కోట్లకు పైనే బకాయిలను పెండింగ్‌లో పెట్టింది. వైసీపీ పాలకులను ప్రసన్నం చేసుకున్న కొందరు మిల్లు యజమానులకు గతేడాది మాత్రం బిల్లులు చెల్లించారు. వారిని కలవని రైస్‌మిల్లు యాజమానులకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లోనే పెట్టారు.

పాత బకాయిలను బీజీలుగా చూపుతామనే సంకేతాలు

మిల్లర్లు ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేయాలంటే ముందస్తుగా బ్యాంకు గ్యారంటీ(బీజీ)నిచూపాలి. ఆయా మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కోటి రూపాయల నుంచి రూ.10 కోట్ల వరకు రైస్‌మిల్లు యజమానులు బీజీగా చూపాలి. ఉదాహరణకు రూ.4 కోట్లను ఒక మిల్లు యజమాని బీజీగా చూపాలంటే ఏదైనా ఆస్తి పత్రాలను బ్యాంకు అధికారులకు చూపి, అందులో 10శాతంగా రూ.40లక్షల నగదును బ్యాంకులో చెల్లించాలి. మిల్లులకు రావాల్సిన పాతబకాయిలు విడుదలైతే ఈ నగదులోపాటు మరికొంత నగదును జతచేసి బ్యాంకు గ్యారెంటీగా చూపే అవకాశం ఉంటుందని మిల్లర్లు చెబుతున్నారు. ఈ ఏడాది రైస్‌మిల్లులకు పాతబకాయిలను చెల్లించకుండా, ఆ నగదును బీజీగా చూపుతామనే సంకేతాలు పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారుల నుంచి మిల్లర్లకు చేరాయి. దీంతో రైస్‌మిల్లు యజమానులు అయోమయంలో పడ్డారు. కొందరు మిల్లులకు సంబంధించి దీర్ఘకాలిక రుణాలు తీసుకున్నారని, వాటికి వాయిదాలు చెల్లించాల్సి ఉందని, దీంతోపాటు మిల్లులకు కనీస మరమ్మతులు చేయించాల్సి ఉందని, విద్యుత్‌చార్జీలు, ధాన్యం రవాణా, కూలీల ఖర్చులు ఇవన్నీ పెట్టుకోవాలంటే మళ్లీ అప్పు చేయాల్సిందేనని మిల్లర్లు అంటున్నారు. గతేడాది లెవీ బియ్యం రవాణాచార్జీలను కూడా ప్రభుత్వం చెల్లించలేదని చెబుతున్నారు. పాతబకాయిలను చెల్లిస్తే ఈ ఖరీఫ్ సీజన్‌కు మిల్లులను సిద్ధం చేసుకోవడానికి కొంతమేర అవకాశం ఉంటుందని మిల్లర్లు అంటున్నారు.

న్యూస్ బాక్స్



వెంపటి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాట్యాచార్యులు, నాట్య విద్యార్థులు

ఘనంగా వెంపటి చినసత్యం జయంతి

కూచిపూడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కూచిపూడి నాట్య లెజెండ్ పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతి వేడుకలను కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠం విద్యార్థులు, నాట్యాచార్యులు ఘనంగా నిర్వహించారు. కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ చింతా రవిబాలకృష్ణ మాట్లాడుతూ, కూచిపూడి నాట్యవిద్యలో చినసత్యం నేర్పిన బాణీలను నేటి తరానికి అందించటమే ఆయనకు ఘనమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా చినసత్యం విగ్రహానికి క్షీరాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాట్యాచార్యులు యేలేశ్వరపు శ్రీనివాస్, వేదాంతం వెంకట దుర్గాభవాని, పసుమర్తి హరనాథ శాస్త్రి, వైవీ ఫణికుమార్, నాట్య విద్యార్థులు పాల్గొన్నారు.

జేజేఎం పెండింగ్ బిల్లుల చెల్లింపునకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పెండింగ్ బిల్లులు చెల్లింపులకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుండటంతో ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా పనులు చేసినా బిల్లులు రాకపోవటంతో కాంట్రాక్టర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లుల చెల్లింపువిషయంలో గత వైసీపీ ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు, పార్టీతో సంబంధం ఉన్న వారికి చెల్లింపులు జరిపింది. దీంతో మిగిలిన కాంట్రాక్టర్లు ఆందోళన బాట పట్టారు. కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు పెండింగ్ బకాయిలు ఇవ్వటానికి నిర్ణయించటంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 50 మందికి పైగా కాంట్రాక్టర్లకు రూ.10 కోట్ల మేర బిల్లు చెల్లింపులు జరగనున్నాయి.

జే-గ్యాంగ్ దుకాణం వద్దు!

- ఉయ్యూరు బస్టాప్ వద్ద వైన్ షాపు
- మందుబాబుల వీరంగంతో భయపడుతున్న ప్రయాణికులు
- ఇప్పటికైనా మార్చమంటున్న స్థానికులు

ఉయ్యూరు, ఆంధ్రజ్యోతి

ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లో జే- గ్యాంగ్ ఏర్పాటు చేసిన మద్యం దుకాణంతో అనేక మంది ఇబ్బంది పడ్డారు. విజయవాడ వైపు వెళ్లే బస్టాప్‌వద్ద ఉన్న మద్యం దుకాణంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అనునిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాప్‌ను ఆనుకుని ఓ ప్రైవేట్ బిల్డింగ్‌లో వేలాది రూపాయలకు అద్దెకు తీసుకుని గత ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేసింది. ఉదయం దుకాణం తెరిచిన సమయం నుంచి రాత్రి మూసేవరకు వెళ్లి వచ్చే మందుబాబుల హడావిడి, వారి వాహనాల పార్కింగ్‌తో బస్టాప్ ఖాళీలేక దూరంగా వెళ్లినిలుచుని రోడ్డుపై వెళ్లే వాహనాలకు అడ్డుపడి బస్సు ఎక్కాలిసిన పరిస్థితుల్లో ప్రమాదాలకు గురై ప్రయాణికులు గాయపడుతున్నారు. బస్టాప్ వద్దే దుకాణం ఉండటంతో ప్రయాణి కులు, ముఖ్యంగా మహిళలు బస్సుల కోసం వేచి ఉండే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారు. దుకాణం ఎదుటే మద్యం సేవించడం, మత్తులో వీరంగం వేయడంతో రోడ్డుపై వెళ్లే మహిళలు భయాందోళకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మద్యం దుకాణం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న పరిస్థితులో నూతనంగా ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటుకు అధికారులు అనుమ తించవద్దని కోరుతున్నారు.


ఉయ్యూరు బస్టాప్ వద్ద ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న మద్యం దుకాణం

అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు/ కంకిపాడు, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయనుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం పెనమలూరులోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల చలవేనని తెలిపారు. సోమవారం కంకిపాడులో జరిగిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సభ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి పునాది పడిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రణవి, తహసీల్దారు గోపాలకృష్ణ, సర్పంచ్ లింగాల భాస్కరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, మటపర్తి బుజ్జి, మట్టా జాన్, తోటకూర ఉదయభాస్కర్, కిలారు వెంకట సుబ్బారావు, ఎలమంచిలి ప్రసాద్, శీలం సుమతి తదితరులు పాల్గొన్నారు.


పెనమలూరు పీఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బోడె ప్రసాద్

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

పెనమలూరులోని పీఆర్ కాలనీలో రూ. 18లక్షల ఎన్నార్ఈఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచి లింగాల భాస్కరరావు, అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, తోటకూర ఉదయభాస్కర్, ఎలమంచిలి ప్రసాద్, షేక్ సుభాని, కొడూరి సైదులు, షేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి

ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగ ఈ పల్లె పండుగ అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు బీసీ కాలనీలోని కట్ట రోడ్డు అభివృద్ధికి రూ. 40 లక్షలతో మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండాల్లోని గ్రామాల్లో ప్రధాన్యత క్రమంలో రూ. 23 కోట్లతో పలు రోడ్లు అభివృద్ధికి శంకు స్థాపనలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా, సర్పంచ్ పందిపాటి ఇందిర, ఎంపీడీవో అనూష్, పిఆర్ డీఈ కె. శ్రీనివాస్, ఏఈ రాఘవరావు, ఆర్‌డబ్ల్యుఎస్ వెంకటేశ్వరరెడ్డి టీడీపీ జిల్లా కార్యదర్శి పందిపాటి సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ షకార్, వార్డు సభ్యులు షైనేని దుర్గా భవాని, వేణు, చిన్నబాబు, సుధాకర్, సిద్దయ్య, శ్రీనివాసు, పిఆర్‌పి వెంకటేశ్వరరావు, వెనిగళ్ల రమేష్, నాగటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ప్రసాదంపాడు/ ఉంగుటూరు/ జంక్షన్ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూనే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావు అన్నారు. మంగళవారం రామవరప్పాడులో రూ.37 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు, ఎనికే పాడులో రూ.1.03 కోట్లతో మూడు సీసీరోడ్లకు, పంచాయతీ నిధులు రూ.18.50 లక్షలతో సీసీరోడ్డు, నిడమానూరులో రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు, గూడ వల్లిలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు జీ. బాబూరావు, జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చలమలశెట్టి రమేష్, స్థానిక నాయకులు గూడవల్లి నర్సయ్య, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, అద్దేపల్లి సాంబశివరావు, నబిగాని కొండ, పట్టపు చంటి, కొంగన రవి, రాజా, అరుణ, తుపాకుల శివలీల, కోనేరు శివరామకృష్ణ, రాచర్ల పూర్ణచంద్రరావు, కోనేరు వెంకటనారాయణ, కృష్ణ, బండి వెంకట్రావు, మాదల నాని బాబు, అరవపల్లి రమేష్ పాల్గొన్నారు.

పెదఅవుటపల్లి, పొట్టిపాడులో..

ఉంగుటూరు మండలంలోని పెదఅవుటపల్లి, పొట్టిపాడు గ్రామాల్లో మంగళవారం పల్లెపండుగ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యార్లగడ్డ పెదఅవుటపల్లిలో 80లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీరోడ్లు, పొట్టిపాడులో 27.90లక్షల వ్యయంతో 750మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ అధ్యక్షులు మున్నా రామకృష్ణ, ఈసరి రవికుమార్, పార్టీ కార్యదర్శులు కుందేటి చంద్రశేఖర్, కర్నాటి మణికంఠ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఆళ్ల హనోక్, నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి ఏడుకొండలరావు, మూల్పూరి సాయికళ్యాణి, యార్లగడ్డ విజయ్‌బాబు, అట్లూరి నాని, కడియాల శ్రీను, కడియాల బాబు, గూడపాటి వెంకటేశ్వరరావు, గుడ్డేటి సుధాకర్, పామర్తి నాని, కాండ్రు రమేష్, కాండ్రు జానేషు పాల్గొన్నారు.


పెదఅవుటపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

బండారుగూడెం, వీరవల్లి, ఉమామహేశ్వరపురంలో..

బండారుగూడెం, వీరవల్లి, ఉమామహేశ్వరపురం గ్రామాల్లో ఉపాధిహామీ నిధుల ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. బండారుగూడెంలో రూ.17లక్షల వ్యయంతో 285మీటర్ల సీసీ రహదారులు, కోడూరుపాడులో రూ.19లక్షల వ్యయంతో 300మీటర్ల సీసీ రహదారులు, వీరవల్లిలో రూ.38లక్షల వ్యయంతో శాలివాహన కాలనీ ప్రధాన రహదారి, ఆర్‌పీహెచ్ కాలనీల్లో సీసీ రహదా రుల నిర్మాణానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మాజీ, సబిత, పిల్లా అనిత, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని మునిసిపల్ డ్రైవర్ల సమ్మె

పెనమలూరు, అక్టోబరు15(ఆంధ్రజ్యోతి) : తాడిగడప మునిసిపాలిటీలో ఇంటింటికీ తిరిగి చెత్త ను సేకరించే వ్యాన్ డ్రైవర్లకు మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో సోమవారం నుంచి వారు సమ్మెబాట పట్టారు. మంగళవారం సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను కలిసి విన్నవించగా మునిసిపల్ మంత్రి నారాయణతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సమ్మె బాట వీడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే వారిని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు త్రిమూర్తులు, ఎస్కే మస్తాన్‌వలి, వై సరళ, గుంజి నరసయ్య, నేరెళ్ల, నరేంద్ర, సురేష్, సూర్యనారాయణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న డ్రైవర్లు



రేమల్లె హైస్కూల్‌లో.. ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో..

ఆదర్శనీయుడు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం

ఉయ్యూరు/ పెనమలూరు/ హనుమాన్‌జంక్షన్‌రూరల్/ గన్నవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆదర్శనీయుడు అబ్దుల్ కలాం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు నేరేళ్ల తేజక్లబ్ జిల్లా క్యాబినేట్ డిప్యూటీ సెక్రటరీ నూకల సాంబశివరావు, జోన్ చైర్‌పర్సన్ ఎండీ ఇస్మాయిల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సెక్రటరీ నెల్లి రాంబాబు, ప్రతినిధులు పొగిరి రాము, నల్లా శ్రీనివాస్, హసన్ అహ్మద్, కృష్ణ పాల్గొన్నారు.


కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరేళ్ల తేజ

వీఆర్ సిద్ధార్థలో..

స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో దివంగత భారతరత్న అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనంత్ టెక్నాటజీస్ ఎండీ పావులూరి సుబ్బారావు, వీసీ పీ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఏవీ రత్నప్రసాద్, అకాడమీ సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు తమ ఉద్దేశ్యాలను విద్యార్థులకు తెలియజెప్పారు.

కానూరు అశోక్ జిమ్ ఆధ్వర్యంలో దివంగత అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు అశోక్, శారద, నాగేశ్వరరావు, ఈదా రాజేష్, వైష్ణవి నరేంద్ర, కోటి తదితరులు పాల్గొన్నారు.

రేమల్లె హైస్కూల్‌లో..

రేమల్లె హైస్కూల్‌లో మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చితప్రటానికి విద్యార్థులతో కలిసి హెచ్‌ఎం లూథర్‌పాల్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి భాస్కరరావు, వెంకట కుమారి, రాజేష్, పార్థరథి, రవిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

నవభారత్ హైస్కూల్‌లో..

విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కరస్పాండెంట్ షేక్ ఇమాం అన్నారు. ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ షేక్ జకీరా సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల్లో పురోభివృద్ధిని పెంచాలి

గన్నవరం/ హనుమాన్‌జంక్షన్ రూరల్/ కంకిపాడు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పిల్లలలో పురోభివృద్ధిని పెంచాలని గన్నవరం ఎంఈవో-1 కొండా రవికుమార్ అన్నారు. స్థానిక భవితా కేంద్రం ఆధ్వర్యంలో డిస్లెక్సియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం ఝాన్సీ రాణి, రామానుజమ్మ, సుభాషిణి, శ్రీనివాసరావు, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

వీరవల్లిలో..

వీరవల్లి భవిత(దివ్యాంగుల) కేంద్రం ఆధ్వర్యంలో అభ్యాసన లోపాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన డిస్లెక్సియాపై అవగాహన వాక్‌థాన్‌లో ఎంఈవో-2 సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం ఉషారాణి, భవిత కేంద్ర ఐఈడీ ఉపాధ్యాయులు చంద్రకళ, సుశీల, నాగమణి, ఏఎన్‌ఎం నాగమణి పాల్గొన్నారు.

కంకిపాడులో..

దివ్యాంగుల వైకల్యాలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని కంకిపాడు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పి. సాంబశివరావు అన్నారు. కంకిపాడులో నిర్వహించిన అభ్యాసన వైకల్యాలుపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శిరీష, ఐఈఆర్‌పి పి.వి.డి. నాగేశ్వరి, ఎం. దీప్తి, ఫిజియోథిరపిస్ట్ పి. ఇందిర ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140,149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 515

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరపనేనిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు తెలిపారు. తెంపల్లి, బల్లిపర్రు, మెట్లపల్లి, కండ్రిక, చిక్కవరంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు.


పట్టభద్రులకు ఓటు నమోదు దరఖాస్తులు అందజేస్తున్న జంక్షన్ పట్టణ టీడీపీ నాయకులు

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : రానున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పట్టభద్రులంతా తమ ఓటును నమోదు చేసుకోవాలని టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అర్హులైన పట్టభద్రులకు ఫారం-18ను అందించారు. ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు టీడీపీ పట్టణ కార్యాలయంలో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టా సురేష్, గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వా వేణుగోపాల్, యలమంచిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కాల్వలో దూకి ఆటోడ్రైవర్ ఆత్మహత్య

గన్నవరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా పోలవరం కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్కూరు ఎస్సై సీహెచ్ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా(42) ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. సుమారు 20ఏళ్ల క్రితం ఏలూరుకు చెందిన జుబేదాతో వివాహం జరుగగా ఇద్దరు అబ్బాయిలు కాగా, మొదట్లో భార్య పిల్లలను బాగానే చూసుకునే వాడు తర్వాత మద్యానికి బానిసై వేధిస్తుండటంతో జుబేదా ఇద్దరు కొడుకులను తీసుకుని పదేళ్ల క్రితం వెళ్లిపోయింది. అతడు వృద్ధురాలైన తల్లి వద్ద ఉంటూ నిత్యం మద్యం సేవించి ఇంటికి కూడా సరిగ్గా రాకపోవటంతో తల్లి మందలించింది. సోమవారం రాత్రి పూటుగా మద్యం సేవించి ఆత్మహత్య చేసుకుంటాననంటూ ఆటో వేసుకుని పోలవరం కాలువ వైపు వెళ్లాడు. అతని బంధువులు కూడా వెనుక వెళ్లగా వారు చూస్తుండగానే కాలువలో దూకాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం అతని మృతదేహం లభ్యమైంది. అతని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.




కె.సీతారాంపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు.. చినఅవుటపల్లిలో..

పట్టుపురుగుల పెంపకంతో అధిక ఆదాయం

సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ వాణి

హనుమాన్‌జంక్షన్‌రూరల్/ గన్నవరం, అక్టోబరు 15 (ఆంధ్ర జ్యోతి) : ప్రకృతి విపత్తుల వల్ల పంటల్లో నష్టభయం లేకుండా తక్కువ ఖర్చు, తక్కువ నీటి వినియోగంతో నెలవారీ ఆదాయం వల్ల రైతు ఆర్థికాభివృద్ధి కోసం పట్టు పురుగుల పెంపకంను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ వాణి సూచించారు. కె.సీతారాంపురంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో భవానితో కలిసి ఆమె పాల్గొన్నారు. మల్బరీ తోటలు సాగు చేసేందుకు ఎకరానికి రూ.30వేల వరకూ ఖర్చు అవుతుందని, ప్రతి 21రోజులకు మొక్కను కత్తిరించి పట్టుపురుగులకు ఆహారం వేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని సాగు వివరాలు వివరించారు. వరిలో ఎలుకల నివారణ, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎలుకల నివారణ మందు గురించి వ్యవసాయశాఖ అధికారి జె.భవాని రైతులకు వివరించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకోవాలి

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే విధంగా వ్యవసాయాన్ని మలుచుకోవాలని డీడీఏ మనోహర్‌రావు అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి, తెంపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏవో ఎన్ఎల్ తేజస్వీ, వీఏఏలు పాల్గొన్నారు.

డిబేట్‌లో నున్న విద్యార్థుల ప్రతిభ

విజయవాడ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్ర జ్యోతి) : న్యూక్లియర్ ఫ్యామి లీ ఈజ్ ఏ బూన్ నాట్ ఏ బేన్ పేరుతో వారధి ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి డిబేట్ పోటీల్లో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచారు. రిటైర్డ్ చీఫ్ సెక్రెటరీ మోహన్ కందా పర్యవేక్షణలో అక్టోబరు 5న జరిగిన ఆన్‌లైన్ డిబేట్‌లో పోటీల వివరాలు మంగళవారం వెల్లడించారు. పోటీల్లో పాల్గొన్న నున్న విద్యార్థులు జి. సంధ్య, కె. సలోమి, ఏ. ఐశ్వర్యల టీమ్ మూడవ స్థానంలో నిలవడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని మంగళవారం అభినందించారు.

వృత్తినైపుణ్య కోర్సుల్లో శిక్షణ

ఉంగుటూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఈ నెల 21, 25 తేదీల్లో పలు వృత్తినైపుణ్య కోర్సుల్లో ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి ఉచిత శిక్షణా కేంద్రం (యూబీఆర్ ఎస్ఈటీఐ) డైరెక్టర్ పి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఫోటోగ్రఫీ-వీడియోగ్రఫీ, మగ్గం అండ్ ఎంబ్రాయిడరీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, బ్యూటీషియన్ కోర్సు, మహిళా టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

దివి 'మిస్సైల్'

క్షిపణి పరీక్షలకు అనువైన ప్రాంతంగా గుల్లలమోద





రెండు మూడేళ్లలో క్షిపణి పరీక్ష కేంద్రం సిద్ధం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి సలహాదారు, డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్ రెడ్డి

మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ (ఎంటీఆర్- క్షిపణి పరీక్ష కేంద్రం) నిర్మాణానికి కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలోని గుల్లలమోద అత్యంత అనువైన ప్రదేశమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి సలహాదారు, డీఆర్డీవో మాజీ చైర్మన్ జి. సతీశ్ రెడ్డి అన్నారు. అక్టోబరు 10న పీఎం మోదీ నేతృత్వంలోని భద్రతావ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) గుల్లలమోదలో ఎంటీఆర్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. ఈ నేపథ్యంలో గుల్లలమోదలో ఎంటీఆర్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన సతీశ్ రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... దేశంలో రెండో మిస్సైల్ టెస్టింగ్ రేంజి (ఎంటీఆర్) ఏర్పాటు ప్రతిపాదన 15 ఏళ్ల నాటిది. గుల్లలమోదలో వాతావరణ, భౌగోళిక పరిస్థితులను పర్యావరణ మార్పులను అధ్యయనం చేస్తూ వచ్చాం. రేంజి సేఫ్టీ వంటి అంశాలు పరిశీలించాం. వీటిని పరిగణనలోకి తీసుకుని గుల్లలమోద అత్యుత్తమ ప్రాంతంగా గుర్తించాం.

సేఫ్టీపరంగా భేష్

మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ కోసం ఒక ప్రదేశాన్ని ఎంపిక చేసే ముందు చుట్టుపక్క కొన్ని కిలోమీటర్లలో జనావాసాలు ఉండరాదు. అనుకోని ప్రమాదం వస్తే ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. దీన్నే రేంజి సేఫ్టీ అంటాం. ఇక్కడ 6 కిలోమీటర్ల రేడియస్‌లో జనావాసాలు లేవు. పైగా సముద్రం లోతు తక్కువ. ఇవన్నీ కలిసొచ్చే అంశాలు. 5వేల కిలోమీటర్ల రేంజికి మించిన క్షిపణులనూ ఇక్కడ పరీక్షించవచ్చు.

వ్యూహాత్మక అవసరం

దేశంలో ప్రస్తుతం ఒడిశాలోని బాలాసోర్ వద్ద మాత్రమే క్షిపణి పరీక్ష కేంద్రం ఉంది. దేశంలో ఇటీవల క్షిపణుల తయారీ పెరిగింది. ఉన్న ఒక్క పరీక్ష కేంద్రానికి ఇబ్బందులొచ్చినా, శత్రుదేశాల దాడులకు గురైనా ప్రత్యామ్నాయంగా రెండో పరీక్ష కేంద్రం అవసరం. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా క్షిపణుల తయారీ జరుగుతోంది. అక్కడి నుంచి గుల్లలమోదకు ఐదారు గంటల్లో చేరుకోవచ్చు. ఈ కారణంగానూ గుల్లలమోద అనువుగా ఉంది.

రెండుమూడేళ్లలో సిద్ధం

రెండుమూడేళ్లలో ఎంటీఆర్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. దీంతో అభివృద్ధిపరంగా ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోనుంది. సుమారు 1000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి దొరుకుతుంది. మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి.

(విజయవాడ, అవనిగడ్డ - ఆంధ్రజ్యోతి): గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం పనులను పునఃప్రారంభించేందుకు కేంద్రం అనుమతివ్వటంతో ఈ ప్రాంత అభివృద్ధికి అవకాశం ఉంటుందని ఈ ప్రాంతవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒడిశాలోని బాలాసోర్ కంటే అనువైన ప్రదేశం కోసం డీఆర్డీవో పరిశీలన చేపట్టగా, 2010లో నాగాయలంక మండలం గుల్లలమోద ప్రాంతం అనువైనదిగా డీఆర్డీవో గుర్తించింది. దీంతో డీఆర్డీవో అధికారులు దివి ప్రాంతంలో పర్యటించి క్షిపణి పరిశోధన కేంద్రం, రహదారుల ఏర్పాటుకున్న అవకాశాలను పరిశీలించి డీఆర్డీవోకు నివేదిక పంపించగా, గుల్లలమోదలో డీఆర్డీవో క్షిపణి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి 2011లో నివేదించింది. ఇందుకు 386 ఎకరాల భూమి కావాలని ప్రతిపాదించగా, 2014లో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చించి 2017లో 351.61 ఎకరాల భూమిని కేటాయించింది. అనుమతుల కోసం ఈ భూమిని అటవీశాఖకు అప్పగించగా 2017లోనే 1352 జీవోను జారీ చేసి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి తొలి దశ అనుమతులు వచ్చాయి. ఈ ప్రాంతం సీఆర్‌జెడ్ పరిధిలో ఉండటంతో దాన్నుంచి కూడా మినహాయింపు కోరగా, 2018లో కేంద్రం మినహాయింపునిచ్చింది. అనంతరం 2019 ఆగస్టు 9న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ రెండో దశ అనుమతులు కూడా ఇవ్వటంతో ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న డీఆర్డీవో చుట్టూ కాంపౌండ్ వాల్, పరిపాలన భవనం నిర్మించింది. నాటి డీఆర్డీవో చైర్మన్ సతీష్ రెడ్డి 2020-21 మధ్య ఈ ప్రాజెక్టును సందర్శించి పనులను పరిశీలించారు. తొలిదశలో రూ.1800 కోట్లకుపైగా నిధులతో నాటి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో శంకుస్థాపన చేయించి 2021లో పనులు పూర్తి చేయాలని డీఆర్డీవో భావించింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని గన్నవరం సమీపంలో అతిథిగృహాల నిర్మాణం, ముఖ్య శాస్త్రవేత్త నివాస సముదాయాలకు స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, నాటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్పందించకపోవటంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. పైగా ఈ ప్రాజెక్టును గుజరాత్ తరలించాలని భావించినా గుల్లలమోద ప్రాంత భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును ఇక్కడే కొనసాగిస్తే బాగుంటుందని డీఆర్డీవో కేంద్రానికి నివేదించింది. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకుంటే ప్రాజెక్టు ఎలా ముందుకు తీసుకెళ్తామంటూ కేంద్రం ఈ ఫైలును పక్కన పెట్టింది. ఇటీవల ఎన్నికల్లో మళ్లీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో రాష్ట్ర ప్రభుత్వం డీఆర్డీవో పంపిన ప్రతిపాదనలకు అంగీకారం తెలపటంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. రానున్న ఐదేళ్లలో రూ.26వేల కోట్ల మేర డీఆర్డీవో ఖర్చు చేసే అవకాశాలున్నాయి.

> గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో నాలుగేళ్లుగా ఎలాంటి పురోగతి లేకుండా ఉన్న గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం పనులకు మోక్షం లభించింది. పనులు మళ్లీ పునఃప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఇక దివి ప్రాంతంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని స్థానికులు భావిస్తున్నారు. తొలుత ఈ ప్రాజెక్టును గుజరాత్ తరలించాలని భావించినా ఇక్కడున్న వాతావరణ అనుకూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇక్కడే కొనసాగించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇక్కడి నుంచి అయితేనే దాదాపు 5వేల కిలోమీటర్ల రేంజ్ వరకు క్షిపణులను పరిశీలించవచ్చని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు.

- దేశానికి రెండో క్షిపణి పరీక్ష కేంద్రం వ్యూహాత్మక అవసరం
- 5 వేల కిలోమీటర్ల రేంజ్‌కి మించిన క్షిపణులనూ పరీక్షించవచ్చు
- నాలుగేళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం పనుల పునఃప్రారంభానికి కేంద్రం అనుమతి
- స్థానికంగా మెరుగుపడనున్న ఉపాధి, మౌలిక సదుపాయాలు

అభివృద్ధి దిశగా దివి ప్రాంతం..

క్షిపణి పరీక్ష కేంద్రానికి భారీ వాహనాల రాకపోకలకు అనువుగా రహదారుల నిర్మాణం జరుగుతుందని, తద్వారా ఈ ప్రాంతానికి బయటి ప్రాంతాలతో కనెక్టివిటీ మరింత మెరుగుపడతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభమవటంతో మచిలీపట్నం నుంచి గుల్లలమోదకు రహదారి వచ్చే అవకాశం ఉందని, దీనికి తోడు రైల్వేలైన్ కూడా వచ్చే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇప్పటికే రైల్వే మంత్రిత్వ శాఖ మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు రైల్వేలైన్ ప్రతిపాదించగా, తొలి దశలో మచిలీపట్నం నుంచి రేపల్లె లేదా భట్టిప్రోలు వరకు గానీ రైల్వే లైన్ వేసేందుకు అంగీకరించినట్టు ఎంపీ వల్లభనేని బాలశౌరి ఇటీవల ప్రకటించారు. ఈ రైల్వేలైన్ చల్లపల్లి మీదుగా నేరుగా భట్టిప్రోలు వెళ్తుందా, లేక చల్లపల్లి, మోపిదేవి మీదుగా రేపల్లె వైపు వెళ్తుందా? అన్న విషయంలో స్పష్టత రాలేదు. ఏదేమైనా ఈ ప్రాంతానికి రైల్వేలైన్ రాక తప్పనిసరి అయ్యే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

మెరుగుపడనున్న ఉపాధి అవకాశాలు

దాదాపుగా రూ.26వేల కోట్ల ప్రాజెక్టు, అందునా రక్షణ రంగ ప్రాజెక్టు కావటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని స్థానికులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌లో డీఆర్డీవోకు విడి పరికరాలు తయారుచేసే వందలాది చిన్న చిన్న యూనిట్లు వెలిశాయని, అలాంటి అవకాశాలే ఇక్కడా మెరుగుపడతాయని డీఆర్డీవోకు విడిభాగాలు అందించే దివి పారిశ్రామికవేత్త ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేంద్రానికి మౌలిక వసతులు సమకూర్చే క్రమంలో స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే కార్మికులకు ఓ టౌన్‌షిప్ వచ్చే అవకాశం ఉందని, దీంతో ఈ ప్రాంత ప్రజల రూపురేఖలు మారే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

భౌగోళిక పరిస్థితులు అనుకూలం

ఈ క్షిపణి పరీక్షా కేంద్రానికి ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులే అనుకూల అంశాలుగా డీఆర్డీవో భావిస్తుంది. ఎందుకంటే ఉపగ్రహం నుంచి ఈ ప్రాంతాన్ని పరిశీలించినా పరీక్షలు జరిపే స్థలంపై ఎక్కువ సమయం నీడ పడే అవకాశం ఉండటంతో రక్షణపరంగా అనుకూలంగా ఉందని, దీంతో ఇక్కడ జరిగే పరీక్షల గురించి ఇతర దేశాలు పసిగట్టే అవకాశం ఉండదని రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు. దీనికి తోడు క్షిపణి పరీక్షలు నిర్వహించే ప్రదేశం గుల్లలమోదలో ఇప్పటికే నిర్మిస్తున్న పరిపాలన భవనం నుంచి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉండటం జనావాసాలపై ప్రభావం చూపకపోవటం పరీక్ష కేంద్రం ఏర్పాటుకు డీఆర్డీవో ఆసక్తి చూపటానికి మరో కారణం. అలాగే దివి ప్రాంతం చుట్టూ ఉండే సముద్రం ఎక్కువగా మెరక తేలి ఉండటంతో సముద్ర మట్టం గుండా ఈ ప్రాంతానికి ఇతర దేశాల రక్షణ ఓడలు రావటానికి ప్రతికూల అంశమని చెబుతున్నారు. ఇప్పటికే ఇతర దేశాలకు చెందిన జాలర్లు పొరపాటున భారత సముద్ర జలాల్లోకి వచ్చినప్పుడు వారి భారీ పడవలు నాగాయలంక నుంచి సముద్రంలో 10 -15 కిలోమీటర్ల దూరంలో మెరకలో చిక్కుపోవటాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు.



అభివృద్ధికి బాటలు

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

నాగాయలంక మండలంలో క్షిపణి కేంద్రం ఏర్పాటుతో దివి ప్రాంత అభివృద్ధికి బాటలు పడతాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు సాధించి ప్రహరీ నిర్మించారని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ సహకరించకపోవడంతో పనులు నిలిచి క్షిపణి కేంద్ర భవిత అనుమానాస్పదంగా మారిందన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం, మోదీ సౌజన్యంలో క్షిపణి కేంద్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. దీనికి ప్రధాన కారకుడైన సతీశ్‌రెడ్డిని అభినందించారు. ఇక అభివృద్ధి ఊపందుకుంటుందని, అనుబంధ ల్యాబ్‌లు, ఇంటర్నేషనల్ సెంటర్లు, సప్లై పరిశ్రమలతో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

'దివి' అభివృద్ధికి ఊతం

డాక్టర్ ఏవీఎల్ నారాయణ, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్, నాగాయలంక



కేంద్ర ప్రభుత్వం డీఆర్డీవో ప్రాజెక్టు పనులకు అనుమతినివ్వటం ఈ ప్రాంత అభివృద్ధికి ఊతమిచ్చినట్టే. రోడ్లవ్యవస్థ మెరుగవడటంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కొత్తగా డీఆర్డీవోకు అనుబంధంగా చిన్న తరహా పరిశ్రమలు వచ్చే అవకాశాలున్నాయి.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండు

చన్నగిరి లతా మోహన్, వ్యాపారి, నాగాయలంక



డీఆర్డీవో ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించటంతో ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనటంలో సందేహం లేదు. ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి కావాల్సి ఉంది. కొన్ని కారణాలతో పనులు నిలిచిపోవటం బాధించింది. తాజాగా కేంద్రం ఇక్కడే క్షిపణి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని అనుమతులివ్వటం అభినందనీయం.



మిల్లులో బియ్యం రికార్డులను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

రైస్ మిల్లులో మంత్రి తనిఖీలు

- పీడీఎస్ బియ్యం స్వాధీనం ● మిల్లు సీజ్‌కు ఆదేశం

కంచికచర్ల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లాలోని ఒక రైస్ మిల్లుపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. కాకినాడ పోర్టుకు పంపించేందుకు లారీకి ఎగుమతి చేస్తున్న పాలిష్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామ పరిధిలో ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలో జాతీయ రహదారి పక్కన గల లక్ష్మీగణపతి రైస్ మిల్లుపై మంగళవారం రాత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మికంగా దాడి చేసి క్షుణంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో కాకినాడ పోర్టుకు పంపించేందుకు లారీకి బియ్యం ఎగుమతి చేస్తున్నారు. సగం లారీకి బియ్యం లోడ్ చేశారు. జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఎ. పాపారావు, ఎఎస్‌ఓ డి.లక్ష్మీనారాయణ, జిల్లా తూనికలు కొలతల అధికారి డి.రామ్‌కుమార్ తదితర అధికారులు ఉన్నారు. పాలిష్ చేసిన బియ్యాన్ని లారీకి లోడ్ చేస్తున్నారు. ఆ బియ్యంలో పీడీఎస్ బియ్యం కూడా ఉన్నట్టుగా గమనించారు. మొత్తం 103 టన్నుల బియ్యం ఉన్నట్టుగా రికార్డులను పరిశీలించి నిర్ధారించారు. అయితే బియ్యంతో పాటుగా మిల్లును సైతం సీజ్ చేయాల్సిందిగా మంత్రి మనోహర్, అధికారులను ఆదేశించారు. కాగా, సరిగ్గా నెల క్రితం ఈ మిల్లులోనే సెప్టెంబరు నెల 15వ తేదీన కంచికచర్ల పోలీసులు 540 సంచుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవటం గమనార్హం.

బీజేపీలోకి విద్యావేత్త శివకృష్ణ గౌడ్

విజయవాడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా నిమ్మకూరుకు చెందిన విద్యావేత్త జంపాని శివకృష్ణగౌడ్ బీజేపీలో చేరారు. నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మంగళవారం బీజేపీ కండువా కప్పుకున్నారు. మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ ఆయనను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివకృష్ణగౌడ్ విజయవాడలో ఫోర్బ్స్ బిజినెస్ స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. శివకృష్ణగౌడ్ తండ్రి బీజేపీలో కొనసాగారు. ఆయన బాటలోనే శివకృష్ణగౌడ్ పయనిస్తున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛతా పఖ్వాడా ప్రచారం

రైల్వేస్టేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో అక్టోబరు 1 నుంచి 15 వరకు నిర్వహించిన స్వచ్ఛతా పఖ్వాడా (15 రోజుల) ప్రచారం విజయవంతంగా ముగిసిందని విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) నరేంద్ర ఏ పాటిల్ చెప్పారు. మంగళవారం నగరంలోని డీఆర్ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 1 నుంచి 15 వరకు "స్వభావ స్వచ్ఛతా, సంస్కార స్వచ్ఛతా" అనే అంశంపై జరిగిన పరిశుభ్రత స్పెషల్ డ్రైవ్ విజయవంతమైందన్నారు. పక్షం పాటు సాగిన ప్రచారంలో డివిజన్ పరిధిలో అధికారులు, సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్కౌట్స్, గైడ్స్, ఎన్జీవోలు చురుగ్గా పాల్గొన్నారన్నారు. డివిజన్‌లో సుమారు 820 కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వచ్ఛతా హి సేవ ద్వారా అదనంగా 1303 కార్యక్రమాలు నిర్వహించిచామన్నారు.

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

- విధులకు ఆలస్యంగా రావడంతో కన్నెర్ర చేసిన ఇన్‌స్పెక్టర్ ● విధుల మార్పు మరో కారణం

విజయవాడ/గుణదల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ సోమవారం రాత్రి ఆత్మహత్యకు యత్నించింది. భవానీపురంలో నివాసముంటున్న భవానీ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వాసుపత్రిలో అవుట్ పోస్టు విభాగంలో విధులు నిర్వర్తిస్తోంది. ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ దసరా సందర్భంగా సిబ్బందికి కొత్త యూనిఫాం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి స్టేషన్‌లో రాత్రిపూట రోల్‌కాల్ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్టేషన్ సిబ్బందిని సోమవారం రాత్రి రోల్‌కాల్‌కు పిలిచారు. వివిధ ప్రాంతాల్లో బీట్లకు వెళ్లే సిబ్బంది ఏమేం చేయాలో నిర్దేశించిన తర్వాత యూనిఫాం అందజేశారు. ఈ రోల్‌కాల్‌కు భవానీ ఆలస్యంగా వచ్చింది. దీంతో ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ కన్నెర్ర చేశారు. అందరి ముందు మందలించడంతో మనస్తాపం చెందిందని కొందరంటున్నారు. అయితే ఈ ఘటనకు మరో కారణం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వాసుపత్రి అవుట్ పోస్టులో భవానీ నాలుగేళ్లుగా పనిచేస్తోంది. అక్కడి నుంచి మార్చాలని ఇన్‌స్పెక్టర్ భావించినట్టు సమాచారం. ఈ రెండు కారణాలతో ఆమె ఇంటికి వెళ్తుండగా బీఆర్టీఎస్ రోడ్డులో నిద్రమాత్రలు మింగినట్టు తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఈ విషయం మరో మహిళా కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి చెప్పింది. ఆమె వెంటనే స్టేషన్ అధికారులకు చెప్పడంతో వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని భవానీని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ఇన్‌స్పెక్టర్ వేధించలేదు: దామోదర్, ఏసీపీ

భవానీ నాలుగేళ్లుగా ప్రభుత్వాసుపత్రి అవుట్ పోస్టులో పనిచేస్తోంది. సోమవారం రాత్రి స్టేషన్ డ్యూటీ చేయాలని ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ ఆదేశాలిచ్చారు. యూనిఫాంలో డ్యూటీకి రాకపోవడంతో డ్రెస్‌కోడ్ పాటించకపోవడం మంచిపద్ధతి కాదని ఇన్‌స్పెక్టర్ మందలించారు. దీంతో ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది. భవానీని ఇన్‌స్పెక్టర్ వేధించారన్నది అవాస్తవం.



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

'ఇన్ఫోసిస్' సహకారం అభినందనీయం

- మంత్రి సత్యకుమార్ యాదవ్

వన్‌టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఇటీవల సంభవించిన వరదలకు నష్టపోయిన బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండటంతో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అందించిన సహకారం మరువలేనిదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం భవానీపురం స్వాతిరోడ్డులోని ఎన్డీయే కార్యాలయంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో సుజనా ఫౌండేషన్, రామకృష్ణా ఆశ్రమం ఆధ్వర్యంలో 3వేల మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వరద బాధితులకు రామకృష్ణా సేవా ఆశ్రమం అధ్యక్షుడు జపానంద స్వామి, ఇన్ఫోసిస్ సహకారంతో 3వేల మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేయటం, ఎమ్మెల్యే సుజనా చౌదరి లక్షలాది మందికి భోజనాలు, నిత్యావసర సరుకులు, తాగునీరు, వైద్య సేవలు అందించటం అభినందనీయమన్నారు. రామకృష్ణా సేవా ఆశ్రమం అధ్యక్షుడు జపానంద స్వామి, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఇన్ఫోసిస్ వైస్ చాన్సలర్ వెంకటేశ్వర్లు, బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

- అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో మృతదేహం లభ్యం

విజయవాడ రూరల్, పాయకాపురం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం సహా అవుట్ ఫాల్ డ్రైన్‌లో పడి ఓ యువకుడు మృతి చెందాడు. రెండ్రోజుల తర్వాత మృతదేహాన్ని గుర్తించిన నున్న రూరల్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. న్యూ రాజీవ్‌నగర్‌కు చెందిన షేక్ సుల్తాన్ (23) ఇంజనీరింగ్ చదువు మధ్యలో ఆపేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈనెల 13న రాత్రి 10.30 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఈనెల 14న నున్న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం కండ్రిక సెంటర్ నుంచి రామవరప్పాడు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న అవుట్‌ఫాల్ డ్రైన్‌లో సుల్తాన్ పడి ఉండటాన్ని స్థానికుల ద్వారా పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సుల్తాన్ మృతదేహానికి 150 మీటర్ల దూరంలో అదే కాలువలో ద్విచక్రవాహనం పడి ఉండటాన్ని గుర్తించి బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సుల్తాన్ మృతదేహాన్ని బయటకు తీస్తున్న సిబ్బంది

దుర్గగుడిలో భవానీల రద్దీ



వన్‌టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో అమ్మవారి దర్శనానికి మంగళవారం సాధారణ భక్తులతో పాటు భవానీలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దసరా ఉత్సవాలు 12న ముగిసినా భవానీల తాకిడి కొనసాగుతూనే ఉంది. కృష్ణమ్మ చెంత స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఇరుముడులు సమర్పించుకుంటున్నారు. దీంతో ఆలయ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. క్యూలైన్లలో భవానీలు జై భవానీ, జైజై దుర్గాభవానీ అంటూ నినదించటంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈవో కేఎస్ రామారావు భవానీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, ఆలయ ప్రాంగణం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. తాగునీరు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. కనకదుర్గానగర్, అర్జునవీధి, రథం సెంటర్ దుకాణాల వద్ద భవానీల సందడి అధికంగా ఉంది.

విష్ణు ఓవర్సీస్‌పై చర్యలు తీసుకోండి

- జనసేన జనవాణిని ఆశ్రయించిన బాధితులు



వన్‌టౌన్, అక్టోబరు 15 ఆంధ్రజ్యోతి: నిరుద్యోగ యువతను నిండా ముంచి కోట్లాది రూపాయలు దోచుకున్న విష్ణు ఓవర్సీస్ సంస్థ నిర్వాహకులు సూరాబత్తుని కృష్ణ చైతన్య, లక్ష్మీశెట్టి జయరాంపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆ సంస్థ బాధితులు జనసేన జనవాణిని ఆశ్రయించారు. మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా విష్ణు ఓవర్సీస్ వ్యవహారాన్ని బాధితులు ఎమ్మెల్యేకు వివరించి వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే ఈ వ్యవహారాన్ని హోం మంత్రి వంగలపూడి అనితకు తెలిపి సీఐడీతో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళతామని బాధితులకు హామీ ఎమ్మెల్యేతో పాటు పార్టీ నేతలు సుందర రామిరెడ్డి, ఆర్.అజయ్ వర్మ, తిరుపతి అనూష పాల్గొన్నారు.

క్రీడాకారులకు సమన్యాయం చేయండి

- చంద్రబాబుకు కేపీ రావు లేఖ

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ సీట్ల భర్తీ, ఉన్నత విద్యాభ్యాసానికి, ఉద్యోగాల భర్తీ వ్యవహారాల్లో ప్రతిభ కలిగిన జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించిన క్రీడాకారులకు కులం పరిగణనలోకి తీసుకోకుండా సమ న్యాయం పాటించేలా జీవోను సవరించాలని రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కేపీ రావు సీఎం చంద్రబాబుకు మంగళవారం రాసిన లేఖలో కోరారు. కుల రిజర్వేషన్లు స్పోర్ట్సు కోటాకు వర్తించదని, ఎన్‌సీసీ, ఎక్స్ సర్వీస్‌మెన్ దివ్యాంగులకూ కులం రిజర్వేషన్లు వర్తించనప్పుడు క్రీడాకారులకు అవసరం లేదని, దీన్ని పరిశీలించాలని, క్రీడాకారులకు ఆర్టీసీ బస్సు ప్రయాణంలో రాయితీ కల్పించాలని అభ్యర్థించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.515	



కేడెట్లకు యూనిఫాం అందజేస్తున్న రవీంద్ర, రామకృష్ణ

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని విద్యార్థులకు మంత్రి కొల్లు రవీంద్ర ఉద్బోధించారు. చిలకలపూడి మునిసిపల్ హైస్కూల్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఎన్‌సీసీ కేడెట్లకు యూనిఫాం అందజేశారు. బండి రామకృష్ణ, కొట్టె వెంకట్రావు, గోపీచంద్, కాశీవిశ్వనాథం, కుంచే నాని, దుర్గాప్రసాద్, డీవైఈవో శేఖర్‌సింగ్, ఎంఈవో దుర్గాప్రసాద్, గురుప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ సతీష్, ఎన్‌సీసీ అధికారి ఆఫీసర్ రామాంజనేయులు, పీడీ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆగిన వాహనాలు

- బిల్లులు చెల్లించక ఆపేసిన కాంట్రాక్టర్
- పారిశుధ్యం అధ్వానం



కాంట్రాక్టర్ నిలిపివేయడంతో కదలని వాహనాలు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం టౌన్)

మచిలీపట్నం నగరంలో గత రెండు రోజులుగా చెత్త తరలించే కార్మికుల ఈలలు వినపడటం లేదు. చెత్త తరలింపు వాహనాలను కాంట్రాక్టరు నిలిపివేయడమే దీనికి కారణం. ప్రతిరోజూ నగరంలోని 50 డివిజన్‌లలో 41 వాహనాల ద్వారా వీధుల్లోని చెత్తను డంపింగ్ యార్డుకు పంపుతున్నారు. అయితే చెత్తను సేకరించే వాహనాల కాంట్రాక్టరుకు నగర పాలక రూ.1.30 కోట్ల బకాయి పడింది. బకాయిలు చెల్లించక పోవడంతో చెత్త తరలింపు వాహనాలను కాంట్రాక్టర్ నిలిపివేశాడు. దీంతో నగరంలోని వీధుల్లో ఎక్కడికక్కడ చెత్తపోగులు పేరుకుపోయాయి. చెత్తను ఎత్తక పోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువైంది. పారిశుధ్య సమస్యతో విషజ్వరాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. చెత్త తొలగించే వాహనాలు నిలిచిపోవడంతో సంబంధిత అధికారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చెత్త సేకరణ రుసుం వసూలును నిలిపివేసింది. దీంతో కాంట్రాక్టరుకు సొమ్మును ఎలా చెల్లించాలో మునిసిపల్ అధికారులకు ప్రశ్నార్థకంగా మారింది.

రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల నుంచి చెత్త సేకరణ పన్ను వసూలు చేయడం లేదు. కాంట్రాక్టరుకు చెల్లించాల్సిన బిల్లుల విషయాన్ని మున్సిపల్ డైరెక్టరేట్ దృష్టికి తీసుకెళ్లాం. బిల్లులను చెల్లించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం.

- కమిషనర్ బాపిరాజు

చెత్త సమస్య



రోడ్డుపైకి వచ్చిన డంపింగ్ యార్డు చెత్త

సిబ్బంది నిర్లక్ష్యం

- నరకం చూపిస్తున్న డంపింగ్ యార్డు

ఆంధ్రజ్యోతి-అవనిగడ్డ : నియోజకవర్గ కేంద్రం అవనిగడ్డ డంపింగ్ యార్డు సమస్య ప్రజలకు నరకం చూపిస్తోంది. అవనిగడ్డ - నాగాయలంక ప్రధాన రహదారిని ఆనుకుని బందలాయిచెరువు సమీపంలో ప్రధాన రహదారి వెంబడి డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. నిర్వహణలో పంచాయతీ సిబ్బంది అలసత్వ వైఖరి కారణంగా చెత్త మొత్తం రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చెత్తను తగలపెడుతుండటంతో ప్లాస్టిక్ వ్యర్థాలు, మాంసపు వ్యర్థాలు తగలబడుతూ వాటి నుంచి వచ్చే చమురు వాసన సమీపంలో ఉన్న బందలాయి చెరువు, ఎస్టీ కాలనీలోని వసించే ప్రజలకు డంపింగ్ యార్డు ఇబ్బందికరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవనిగడ్డ వచ్చిన సందర్భంగా డంపింగ్ యార్డు సమస్యను తొలగిస్తామని హామీ ఇచ్చి రూ.7 కోట్లు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు. డంపింగ్ యార్డు చెత్త తీసుకెళ్లి అశ్వారావుపాలెం సమీపంలో పొలాన్ని కొనుగోలు చేసి అక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని చూడగా, అది అటకెక్కింది. డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





మాట్లాడుతున్న ప్రొఫెసర్ లెనిన్‌బాబు

గణితంపై మరిన్ని పరిశోధనలు చేయాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : గణితంపై ఉపాధ్యాయులు మరిన్ని పరిశోధనలు చేయాలని నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్. లెనిన్‌బాబు అన్నారు. జార్జి కార్నేషన్ హైస్కూల్‌లో మంగళవారం 130 మంది గణిత ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో లెనిన్‌బాబు మాట్లాడారు. సర్ సి.వి.రామన్ వంటి ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సురేష్, కోర్సు డైరెక్టర్ రెంటుచింతల వెంకటరమణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీవైఈవో శేఖర్‌సింగ్, ఎంఈవో దుర్గాప్రసాద్, రిసోర్సుపర్సన్లు డిబిఆర్‌కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం 20న

నాగాయలంక, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : నాగాయలంకలోని మారుతీ విద్యానికేతన్ డిజిటల్ స్కూల్ ఆవరణలో ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తలశిల రఘుశేఖర్ తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



తాళ్లపాలెంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి రవీంద్ర



ఘంటసాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మండలి



నందమూరులో సీసీ రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కాగిత

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- పల్లె పండుగలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలో రూ.38 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో రూ. 30 కోట్ల వ్యయంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రోడ్లు, డ్రైన్ల పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ఇస్తామని, డ్రెయిన్లు రోడ్ల కనెక్టివిటీ చేస్తామన్నారు. గతంలో మూడున్నర కోట్లతో బీచ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లకు 500 మీటర్ల పొడవు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. బీచ్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయపు వనరులు లభించే విధంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. జనసేన నాయకుడు బండి రామకృష్ణ మాట్లాడుతూ, బీచ్ వద్ద జరిగే వివిధ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డబుల్ రోడ్డు వేయడానికి మంత్రి ముందుకు రావడం ముదావహమన్నారు. కూటమి నేతలు గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, తలారి సోమశేఖర్, లంకే శేషగిరి, పంచాయతీ రాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పల్లె సీమల అభివృద్ధే ధ్యేయం

ఘంటసాల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పల్లె సీమల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఘంటసాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఘంటసాల మండలంలో 54 సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సీసీ రోడ్లతోపాటు ఐదు ప్రహరీలు, మినీ గోకులాల షెడ్లు 50 మంజూరైనట్లు తెలిపారు. అనంతరం ఆయన ఘంటసాలలో విలేకరులతో మాట్లాడారు. గుండేరు మేజర్ డ్రెయిన్ అభివృద్ధికి రూ.కోటి 95 లక్షలు, రత్నకోడు మేజర్ డ్రెయిన్ అభివృద్ధికి రూ.73.35 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ, మండలి వెంకట్రామ్, తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వేమూరి సాయి వెంకట రమణ, ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, సర్పంచ్‌లు అంకం మారుతిరావు, బెల్లంకొండ అమలేశ్వరరావు, ఎంపీడీవో డి.సుబ్బారావు, తహసీల్దార్ బి.విజయప్రసాద్, ఈవోపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు, ఏపీవో రాజ్ కుమార్, ఈవో టి.జయలక్ష్మి, బండి పరాత్పరరావు, పరిశె చలపతి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీజీ కలల సాకారం : కాగిత

పెడన రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పల్లెపండుగతో గాంధీజీ కలలు సాకారం కానున్నాయని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నందమూరు, జింజేరు, అచ్చయ్యవారిపాలెం గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో నిర్మించే సీసీ రోడ్లకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలో 24 గ్రామాలలో ఆరు కోట్ల రూపాయలతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, పంచకర్ల సురేష్, గుడిశేవ రామారావు, పరసా రాంబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో జయరామ, ఏఈ ధర్మయ్య పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో సాయిబాబాకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ప్రొఫెసర్ సాయిబాబాది సర్కారు హత్యే

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్‌బాబు

చల్లపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పౌర హక్కుల ఉద్యమ నేత, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాది సర్కారు హత్య అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు ఆరోపించారు. ఇటీవల మృతి చెందిన ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చల్లపల్లి ప్రధాన సెంటర్లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ, 90శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను పదేళ్లపాటు అక్రమంగా నిర్బంధించి అతి క్రూరంగా హింసించటం కక్షపూరిత ధోరణి కాదా అని ప్రశ్నించారు. సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నక్కా శ్రీనివాసరావు, లంకె నాగమల్లి, ప్రజాసంఘాల నేతలు మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కరరావు, సాంబశివరావు, పరుచూరి జనార్ధనరావు, దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి



జాబ్ మేళా కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాగిత

పెడన రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈనెల 22న నిర్వహించే జాబ్‌మేళా క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ప్రభుత్వం చేపట్టే జాబ్‌మేళా కార్యక్రమాలను సద్వినియోగంచేసుకుని ఉపాధి పొందాలని కోరారు. ప్రిన్సిపాల్, రామారావు, పి.వి. గిరి, గంగాధర్, కో-ఆర్డినేట్ బాబు పాల్గొన్నారు.

నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయొద్దు



ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ఘంటసాల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయవద్దని ఎస్‌ఐ ప్రతాప్ రెడ్డికి ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఘంటసాల - కొడాలి ప్రధాన రహదారి, సంత మార్కెట్ సమీపంలో నూతన మ ద్యం షాపు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిసిందని, తమ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు పడతామని వారు ఎస్సైకి వివరించారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, చర్చి, ప్రైవేట్ ట్యూషన్ పాయింట్ ఉందని వివరించారు. మద్యం షాపును గ్రామానికి దూరంగా ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాంబాబు, వేణు (గౌతమ్ ట్యూటోరియల్స్), అమృతం నాంచారమ్మ, అమృతం భూలక్ష్మి, ఏ. సుబ్బమ్మ, మేరుగు కవిత, భిక్షం, రమణ, వెంకటేశ్వరరావు తదితరులు సంతకాలతో వినతిపత్రాన్ని అందజేశారు

యూనియన్ బ్యాంకు నాణేల మేళా



నాణేలు పంపిణీ చేస్తున్న బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ రామలింగారెడ్డి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రైతుబజారులో మంగళవారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు రూ. 10 నాణేల మేళా నిర్వహించారు. వినియోగదారులకు రూ.10ల నాణేలు ఇచ్చారు. బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ రామలింగారెడ్డి ప్రారంభించారు. ఎస్టేట్ ఆఫీసరు అమీర్, రీజనల్ సీనియర్ మేనేజర్ సురేష్, బ్రాంచ్ హెడ్ నవక్రాంత్, జయరాం, నందకిషోర్, సురేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

బంటుమిల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుదులు ఓటు నమోదు చేసుకోవాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు మంగళవారం అర్తమూరు గ్రామపంచాయతీ పరిధిలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పార్టీ కన్వీనర్ కూనసరెడ్డి వీరబాబు, మండల పార్టీ కార్యదర్శి బొర్రా కాశీ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొండ, కాగిత రవి కుమార్, మోతుకూరి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ



బంటుమిల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా మవాతికా షిటోరియో ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2024 పోటీలలో బంటుమిల్లి కొమ్మారెడ్డి విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. ఈ నెల 6వ తేదీన చెన్నైలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో 14 సంవత్సరాల కటా విభాగంలో టి. లాస్య ప్రథమ స్థానం, పదేళ్ల కటా విభాగంలో యోక్షిత ప్రథమ స్థానం, 11 సంవత్సరాల కటా విభాగంలో విష్ణుశ్రీ తృతీయ స్థానం, 9, 8 సంవత్సరాల కటా విభాగంలో కె. హర్షిణి, సోహిత్ వైష్ణవ్ తృతీయ స్థానాలు పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థును, కోచ్ వెంకటేశ్వరరావులను పాఠశాల యాజమాన్యం కొమ్మారెడ్డి కిషోర్, శోభ, హెచ్‌ఎం శ్రీనివాసరావు అభినందించారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మౌలిక వసతులు కల్పించాలని కోరుతూమునిసిపల్ ఉద్యోగుల సంఘ నాయకులు సిహెచ్. మోహనగోపాల్, వి. కృష్ణసాయి తదితరులు మంగళవారం నగర పాలక సంస్థ కమిషనర్‌కు మచిలీపట్నం వినతిపత్రం సమర్పించారు. సంఘ నాయకులు బి.వి. కళ్యాణ్, బి.ఎస్.వి. లక్ష్మి, ఓ. నరేష్, జి. అశ్వనికుమార్, ఏ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘననివాళి

అవనిగడ్డ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డలో ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **అవనిగడ్డ రూరల్ :** పులిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీజె.అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అనిత పాల్గొన్నారు. **ఘంటసాల :** శ్రీకాకుళం గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో ఏపీజె.అబ్దుల్ కలాం చిత్రపటానికి ఉపసర్పంచ్ శీలం శ్రీను నివాళులర్పించారు. గ్రంథాలయాధికారిణి దారా సుజాత, అంగన్‌వాడీ టీచర్ ఆదిరాల కనకదుర్గ, చిన్నారులు, పాఠకులు పాల్గొన్నారు. **గూడూరు :** హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ప్రశాంతి తదితరులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140,149,160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 515

ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర - ఓటు విలువపై అవగాహన

కూచిపూడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర - ఓటు విలువ అంశాలపై మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొవ్వ తహసీల్దార్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్ల నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. నూతన ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తప్పులు సరి చేయటం, పేరు, అడ్రస్‌లో మార్పులు, వీటికి సంబంధించి ఏ విధంగా అప్లికేషన్ పూర్తి చేయాలని, ఎవరికి అందించాలి, నమోదు చేసుకునే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుద్ర శతజయంతి వేడుకలను విజయవంతం చేయండి
సాహితీ స్రవంతి

గుడివాడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : స్థానిక సుందరయ్య భవన్‌లో ఈ నెల 27న ఆరుద్ర శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు లంకా సురేంద్ర తెలిపారు. మంగళవారం సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుద్ర శతజయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కంగారు మోహన్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు సత్యజీ, సత్యంలు హాజరవు తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి, కోశాధికారి అవిర్నేని వెంకటేశ్వరరావు, సభ్యులు వై.కోటేశ్వరరావు, వసుధ బసవేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గుడ్లవల్లేరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు సభ్యులు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గ్లోబల్ వాషింగ్ డే సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు సబ్బులు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఎన్.శశికళ, ఎం.పెరుమాళ్లు, ట్రెజరర్ నవాబు, సూరపనేని పరంధామయ్య పాల్గొన్నారు.

సాగునీటి సరఫరాకు ఇక్కట్లు

● వరిపంటకు నష్టం ● కాల్వలు, డ్రెయినేజీలకు మరమ్మతులు చేయండి
● ఇరిగేషన్ అధికారి గైర్హాజరుపై మండల సమావేశంలో సభ్యుల ఆగ్రహం

తోట్లవల్లూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి కాలువలు, డ్రెయినేజీలను తక్షణమే బాగు చేయాలని, లేనిపక్షంలో వరిపంటకు నష్టం ఏర్పడే ప్రమాదం ఉందని మండల సమావేశంలో సభ్యులు కోరారు. తోట్లవల్లూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చాగంటిపాడు ఎంపీటీసీ సభ్యుడు కళ్లం సాంబ శివారెడ్డి మాట్లాడుతూ తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని, మరోవైపు పంట కాలువలు, డ్రెయినేజీల్లో గుర్రపు డెక్క పెరిగిందని, దీనిని తక్షణమే తొలగించకుంటే వరి పంటకు నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఇరిగేషన్ ఏఈ రాకుండా కిందిస్థాయి సిబ్బంది వచ్చి సమాధానం చెపుతుండగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో కాలువ కట్టలపై గడ్డి



సమావేశంలో ఇరిగేషన్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు సాంబ శివారెడ్డి

వేలం పాటలు నిర్వహించారని, ఆ డబ్బులు ఏమి చేశారో ఎందుకు ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొడ్డపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల ఎదుటే ప్రతిరోజు మద్యం తాగుతున్నాడని, అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎందుకు పట్టించుకోవటం లేదని ఆ గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ ఎంఈవో వెంకటేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వల్లూరుపాలెం జడ్పీ హైస్కూల్ నుంచి బొడ్డపాడు పాఠశాలకు ఎందుకు పంపించారని, ఆ తాగుబోతు ఉపాధ్యాయుడి వల్ల విద్యార్థులు మద్యానికి అలవాటు పడే ప్రమాదం ఉందన్నారు. ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటారా లేక పిల్లలను బడికి పంపటం మాన్పించమంటారా సమాధానం చెప్పాలని సర్పంచ్ ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీడీవో రవికాంత్, తహసీల్దార్ ఎం కుసుమకుమారి పలువురు అధికారులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాభివృద్ధి
ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పమిడిముక్కల, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పల్లె పండుగతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టినట్టయిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పల్లెపండుగలో భాగంగా మేడూరు, హనుమంతపురం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలో రూ.24 కోట్ల నిధులతో 416 సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వర్ల కుమార్‌రాజా మూడు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పమిడిముక్కలలో స్థానిక పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు.


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

పామర్రు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజలెదుర్కొంటున్న సమస్యల తక్షణ పరిష్కర సాధనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల -పరిష్కార వేదికలో వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన పలువురు ప్రజల నుంచి కూమార్‌రాజా అర్జీలను స్వీకరించారు. వాటిల్లో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

శెరిదింటకుర్రులో సీసీ రోడ్లకు శంకుస్థాపనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

గుడివాడ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నూజెళ్ల, శెరిదింటకుర్రు గ్రామాల్లో రూ.20 లక్షలతో సీసీ రోడ్లకు రావి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ ప్రభుత్వం ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం దిశగా పయ నిస్తుందని తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు రహదారుల నిర్మాణానికి చేయూతనివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, గోర్జి సత్యనారాయణ, బీజేపీ ఇన్‌చార్జి దావులూరి సురేంద్రబాబు, జనసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, మెండం వీర్రాజు, పొనుకుమాటి విజయ్, మేడపల్లి వెంకటేశ్వరరావు, ఎండీవో విష్ణుప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


నూజెళ్లలో రహదారి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి

హామీలు అమలు చేస్తేనే ప్రభుత్వాలకు మనుగడ
ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

పామర్రు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధితోపాటు ప్రజలకిచ్చిన సంక్షేమ పథకాల వాగ్దానాలు సంపూర్ణంగా అమలు చేసినప్పుడే ప్రభుత్వాల మనగడ సాధ్యమవుతుందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. పల్లెపండుగ వారోత్సవాల కార్యక్రమంలో మండల పరిధిలోని ఎల్లకుర్రు, కొరిమెర్ల, ప్రాకెర్ల నిమ్మలూరు, గ్రామాలకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులు రూ. 52లక్షలతో నిర్మితమయ్యే నూతన సీసీ రోడ్ల నిర్మాణం కోసం మంగళవారం ఎంపీపీ సంబంధిత అధికార్లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటుగా వాటికి డ్రెయినేజీలు ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాంద్రుజ్యోతి, ఎంపీటీసీ సభ్యులు పి.రత్నకుమారి, పీఆర్ ఏఈ రామారావు, ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో సురేష్, తిరుపతయ్య సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.


నిమ్మలూరులో సీసీ రోడ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్

విజయవాడ రహదారికి మరమ్మతులు చేపట్టండి : సీపీఎం

గుడివాడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : విజయవాడ రహదారికి కనీస మరమ్మతులు చేపట్టాలని, నియోజకవర్గ వ్యాప్తంగా దారుణంగా ఉన్న రహదారులను వెంటనే నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం దృష్టి సారించి నిర్మించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల పరిస్థితిపై ఆరా తీసి మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు లంకా సురేంద్ర, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, యలమర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.


తట్టివర్రులో ఏడీఏ జ్యోతిర్మయి సూచనలు

రసాయనిక ఎరువులు వాడొద్దు

గుడివాడ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : వరి పొలాలు చిరుపొట్ట దశలో ఉన్నందున రసాయనిక ఎరువులు ఎక్కువగా వినియోగించరాదని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ జ్యోతిర్మయి అన్నారు. మంగళవారం రామన్నపూడి, తట్టివర్రు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏడీఏ మాట్లాడుతూ ఎక్కువగా పొటాష్ ఎరువులు ఉపయోగించుకోవాలన్నారు. దోమకాటు రాకుండా పొలాలను పరిరక్షించుకోవాలని కోరారు. ప్రతీ రైతు ప్రతీ రోజు పొలాలను పరిశీలించి పొలంలో ఎటువంటి తేడాలు ఉన్నా వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖాధికారులకు తెలియజేసి తగిన మందులు పిచికారి చేసుకోవాలన్నారు. ఏవో అనంత లక్ష్మి మాట్లాడుతూ ఎలుకల బెడద నివారణ చర్యలు కూడా తీసుకోవాలన్నారు. వీఏఏ అనిత, పశుసంవర్థక శాఖ, ఉద్యానవన శాఖ తదితర శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పంట రైతుల వివరాల జాబితా ప్రదర్శన

గుడ్లవల్లేరు : ఖరీఫ్‌లో సాగు చేస్తున్న పంట రైతుల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను మండలంలోని 17 రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శనకు ఉంచామని మండల వ్యవసాయాధికారి ఎల్.సునీల్ తెలిపారు. ఖరీఫ్ పంట 22102 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారన్నారు. అభ్యంతరాలుంటే ఈనెల 16లోపు అర్జీ రూపంలో సమర్పించాలన్నారు. సమస్యలను పరిశీలించి తుది జాబితాను ఈ నెల 18న విడుదల చేస్తామని అన్నారు.

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

గుడివాడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ట్రాఫిక్ ఎస్సై ప్రసాదరావు కోరారు. పట్టణంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్‌పై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మైనర్‌లకు వాహనాలను ఇవ్వొద్దని, సెల్ ఫోన్ మటాడుతూ వాహనాలను నడపొద్దని, అతివేగంగా, ట్రిపుట్ రైడింగ్ చేయరాదని ట్రాఫిక్ ఎస్సై ప్రసాదరావు సూచించారు.

నిడుమోలు స్థల వివాదంపై అధికారుల విచారణ

కూచిపూడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మొవ్వ మండలం నిడుమోలు జాతీయ రహదారిలోని స్థల వివాదంపై జేసీ గీతాంజలి శర్మ ఆదేశాల మేరకు ఉయ్యూరు ఆర్డీవో బి.ఎస్.హేలషరోన్, మొవ్వతహసీల్దార్ కె.మస్తాన్, రహదారి సర్వేయర్ శ్యామ్ మంగళవారం విచారణ చేపట్టారు. దశాబ్ద కాలం క్రితం నిర్వహించిన నిడుమోలు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్థానిక చెక్‌పోస్టు సమీపంలో బత్తిన ఈశ్వరరావు తన స్థలాన్ని కోల్పోయాడు. అప్పటి నుంచి అతనికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందకపోవటంతో కోర్టును ఆశ్రయించారు. తదనంతరం ఆ స్థలంలో బాధితుడు ఆర్వో ప్లాంట్ నిర్మించుకున్నాడు. ఈ వివాదంపై విచారణలో భాగంగా అధికారుల బృందం నిడుమోలు వెళ్లి బాధిత ఈశ్వరరావుతో చర్చించారు. అలాగే ఆ స్థలంలో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ఆక్రమణలో ఉన్నదా? అతని స్థలంలోనే నిర్మించుకున్నాడా? అన్న విషయాలపై కూడా ఆరా తీశారు. అధికారులు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను ఈశ్వరరావును అడుగగా, లాయర్ వద్ద ఉన్నాయని, మూడు రోజుల్లో చూపిస్తానని తెలిపారు. విషయాన్ని పై అధి కారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులు తెలిపారు. మండల సర్వేయర్ కిషోర్, ఇన్‌చార్జి వీఆర్వో రవి పాల్గొన్నారు.


నిడుమోలులో విచారిస్తున్న అధికారులు

డిస్లెక్సియా వారోత్సవాలు ప్రారంభం

విద్యార్థుల్లో అభ్యసన వైఫల్యాలపై అవగాహన

పెదపారుపూడి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలో డిస్లెక్సియా వారోత్సవాలు ప్రారంభించినట్లు ఐఈఆర్‌పి జి.హరిబాబు మంగళవారం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్లెక్సియా నిర్దిష్ట అభ్యాస వైకల్యాల గురించి ప్రధానంగా అటువంటి విద్యార్థులకు ప్రధానంగా చదవటం, రాయటం వంటి నైపుణ్యాలపై ప్రభావం చూపుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు పెదపారుపూడి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 బి.శ్రీనివాస్, ఎంఈవో-2 కె.సురేష్, జడ్పీ హెచ్ఎం భవాని, సీఆర్పీలు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎం హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

గుడ్లవల్లేరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : చదువుకునే విద్యార్థుల్లో అభ్యసనా వైఫల్యాలు సర్వసాధారణమని మండల విద్యాశాఖ అధికారి -1 జి.జగన్మోహనరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్.ఈ.ఆర్.ఎం హైస్కూల్లో డిస్లెక్సియ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పిల్లల్లో అభ్యసనా వైఫల్యాలు అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించగా జి.జగన్మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 2 జి.గోపాలరావు, సహిత విద్యా రిసోర్స్ పర్సన్ అబ్దుల్ హమీద్ , హెచ్.ఎం రమణ, సీఆర్ఎంటి లు మాధవ, పరమేశ్వరరావులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

పామర్రు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం మంగళ వారం మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో డొక్కుకోటయ్య సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కలాం దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం సమీప పాఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వరరావు, గంగాధరరావు, తదితర్లు పాల్గొన్నారు.


పెదమద్దాలిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గుడ్లవల్లేరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారిచే గుడ్లవల్లేరు ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలానే గ్లోబల్ వాషింగ్ డే సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు సబ్బులు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఎన్.శశికళ, ఎం.పెరుమాళ్లు, ట్రెజరర్ నవాబు, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వై.పి.సి ప్రసాద్, సూరపనేని పరంధామయ్య, జంగం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి
సీఐటీయూ డిమాండ్

గుడివాడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : కూటమి అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిందని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కారిస్తానని యిచ్చిన హామీని వెంటనే కార్యరూపం దాల్చాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గౌరీ శంకర్ సెంటర్‌లో ఉచిత ఇసుక పాలసీపై భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా కొండ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉచిత ఇసుక విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి కార్మికులకు కార్డులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఓలేటి సీతారామయ్య, నాయకులు తంబి, మూడెడ్ల నారాయణ, రమేష్‌బాబు, పండు తదితరులు పాల్గొన్నారు.


గుడివాడ గౌరీశంకర్ సెంటర్‌లో కార్మికుల నిరసన